ప్రజాశక్తి
శుక్రవారం 14 ఫిబ్రవరి 2025 8 పేజీలు
గుంటూరు పల్నాడు

స్వల్పంగా పెరిగిన పట్టభద్ర ఓటర్లు

- ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల్లో 3,47,116 మంది
- తుది ఓటర్ల జాబితా విడుదల చేసిన రిటర్నింగ్ అధికారి నాగలక్ష్మి
- 483 పోలింగ్ కేంద్రాలకు 1444 బ్యాలెట్ బాక్సులు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గానికి ఈనెల 27న జరగనున్న పోలింగ్‌లో 3,47,116 మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈనెల 10వ తేదీ వరకు నమోదు చేసుకున్న తుది ఓటర్ల జాబితాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎస్.నాగలక్ష్మి గురువారం రాత్రి విడుదల

చేశారు. అయితే గత డిసెంబరు 30 నాటికి ప్రకటించిన జాబితాల 2లో

ఓటర్ల జాబితాల వివరాలు

జిల్లా	పోలింగ్ కేంద్రాలు	పురుషులు	స్త్రీలు	ఇతరులు	మొత్తం ఓటర్లు
ఏలూరు	21	9867	6231	1	16,099
కృష్ణా	77	35321	27789	4	63,114
ఎన్‌టిఆర్	112	45525	32625	13	78063
గుంటూరు	149	62549	45542	18	108109
బాపట్ల	34	15321	9167	5	24493
పల్నాడు	90	37973	19261	4	57238
మొత్తం	483	206456	140615	45	347116

ఎమ్మెల్సీ తుది పోరులో 25 మంది

ప్రజాశక్తి-గుంటూరు : ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గానికి ఈనెల 27న జరిగే ఎన్నికలకు సంబంధించి గురువారంతో నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగిసింది. తుది పోరులు 25 మంది ఉన్నారు. పరిశీలనలో మొత్తం 30 మంది అభ్యర్థుల నామినేషన్లు ఆమోదం పొందగా, గురువారం ఉపసంహరణ గడువు నాటికి ఐదుగురు ఉపసంహరించుకున్నారు. వీరిలో మేరిగ మోహనరావు, బొట్ట శివసత్యనారాయణ, మంత్రి బాలకృష్ణ, డేగల సైదారాజు, గుడిస రాంబాబు ఉన్నారు.

బరిలో ఉన్న అభ్యర్థులు వీరే..

కనకం శ్రీనివాసరావు, ఎంద్రెడ్డి శివారెడ్డి, గునుకుల వెంకటేశ్వర్లు, గౌతుకట్ల అంకమ్మరావు, కందుల వెంకటరావు, చుండూరు సత్యబాల సుందరరామశర్మ, ఆలపాటి రాజేంద్రప్రసాద్, లగడపాటి వేణుగోపాల్, జూపూడి శ్యాప్రసాద్, మురుకొండ చంద్రశేఖర్, గంటా మమత, కె.ఎస్.లక్ష్మణరావు, గుమ్మా శ్రీనివాసరావు, ఉమర్ బాషా షేక్, తిరువీదుల శారద, వినయ్‌కుమార్ తంబి ఎమ్మిల, గంగోలు శామ్యూల్, అహ్మద్ షేక్, అరిగల శివరామప్రసాద్, రామకోటయ్య మద్దుమల, దారా విక్రమ్, వై.శోభారాణి, రాధాకృష్ణమూర్తి దుక్కిపాటి, అన్నవరపు ఆనంద్‌కిషోర్, దీపక్ పులుగు ఉన్నారు.

మిర్చికి ధరివ్వకుంటే ఆందోళనే

గతేడాది క్వింటాళ్ రూ.18 వేలు.. ఇప్పుడు రూ.10 వేలలోపే : రైతుసంఘం

ప్రజాశక్తి-గుంటూరు

విలేకర్లతో మాట్లాడుతున్న అజయ్‌కుమార్ తదితరులు

మిర్చి రైతులకు సరైన ధరలు కల్పించి, ఆదుకోకపోతే ఆందోళన తప్పదని రైతుసంఘం జిల్లా కార్యదర్శి కంచుమాటి అజయ్ కుమార్ అన్నారు. క్వింటాళ్‌కు కనీసం రూ.20 వేలు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. బ్రాడీపేటలోని రైతుసంఘం కార్యాలయంలో గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. ప్రస్తుతం గుంటూరు మిర్చియార్డుకు పెద్ద ఎత్తున పంట వస్తోందని, అయితే గతేడాది కంటే ధర సగానికి సగం తగ్గించారని అన్నారు. గతేడాది ఇదే సమయానికి క్వింటాళ్ రూ.18వేలు ఉండగా ఇప్పుడు రూ.10వేల లోపే ఉందన్నారు. తెగుళ్ళు, పెట్టుబడులు పెరిగి, దిగిబడి సరిగా లేక నష్టపోయిన రైతులకు ధరలు కూడా లేకపోవటంతో పూర్తిగా మునిగిపోతున్నారన్నారు. ఎగుమతులు ఆగిపోవడం వల్ల రేటు లేదని చెప్తున్న ప్రభుత్వం ప్రత్యామ్నాయ మార్గాలు చూడాలన్నారు. 25 శాతం మిర్చి కారం మిల్లులు కొనుగోలు జరుగుతుందని, కావున కారం మిల్లులుకు, ప్రాసెసింగ్ యూనిట్లకు ప్రోత్సాహాలు కల్పిస్తే రైతులకు ధర వస్తుందని చెప్పారు. రైతులు నష్టపోతే ఆత్మహత్యలు పెరుగుతాయన్నారు. అంతేకాకుండా భవిష్యత్‌లో మిర్చి దొరికే పరిస్థితి ఉండదన్నారు. మిర్చి యార్డును ప్రక్షాళన చేస్తానని కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ వాగ్దానం చేశారని, మార్కెటింగ్ శాఖ మంత్రి, వ్యవసాయ మంత్రి అచ్చెంనాయుడు కూడా పర్యటనలో గొప్పగా ప్రకటనలు చేసినా ఇప్పటి వరకు చిన్న మార్పు కూడా చేయలేక పోయారని విమర్శించారు.

ఆసియాలోనే పెద్ద మార్కెట్‌గా పేరుగాంచిన గుంటూరు మిర్చియార్డులో రైతులు దోపిడీకి గురవుతున్నారన్నారు. ఈ పరిస్థితుల్లో సిబ్బందిని పెంచాల్సింది పోయి పాత సిబ్బందిని 110 మందితో నడపడం అంటే సాధ్యం కాదన్నారు. ఉన్న సిబ్బందిని కూడా ఇతర అవసరాలకు పంపించారన్నారు. తూకం వేయవలసిన వేమన్లు లేక 2లో

రైతుసేవా కేంద్రాలకు పరుగు

యూనిక్ ఐడి నమోదు కోసం క్యూ - ప్రభుత్వ తీరుపై రైతుసంఘాల్లో అనుమానాలు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి

ప్రభుత్వ పథకాలు, రాయితీలు పొందాలంటే రైతులంతా తమ పేర్లను రైతుసేవా కేంద్రాల్లో నమోదు చేసుకుని యూనిక్ ఐడిని పొందాలని ప్రభుత్వం ఆదేశాలిచ్చింది. దీంతో రైతులు తమ వివరాలు పట్టుకుని తమ గ్రామాల్లోని కేంద్రాలకు పరుగులు పెడుతున్నారు. ఆధార్ కార్డు తరహాలో భూమికి ఆధార్ నంబరు (11 అంకెలతో కూడిన యూనిక్ ఐడి) ఇస్తామని ప్రభుత్వం ఇటీవల ప్రకటించింది. మార్చి 31లోగా ఈ ప్రక్రియను పూర్తి చేయాలని నిర్దేశించారు. ఉమ్మడి జిల్లాలో పట్టాదారుపాసు పుస్తకాలున్న రైతులు ఐదు లక్షల వరకు ఉన్నారు. పిఎం కిసాన్, అన్నదాత సుఖీభవ, సున్నా వడ్డీ, బ్యాంకుల ద్వారా రుణాలు పొందటానికి 2లో

పల్నాడు జిల్లా దాచేపల్లి మండలంలోని ఓ రైతుసేవా కేంద్రంలో నమోదు కోసం నిరీక్షిస్తున్న రైతులు

8లో

ఏర్పాట్లు పరిశీలిస్తున్న గుంటూరు రేంజ్ ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి, పల్నాడు ఎస్‌పి

కోటప్పకొండ తిరునాళ్లకు పటిష్ట బందోబస్తు

అన్ని ఉద్యమాల్లోనూ మా వెన్నంటే ఉంది వారు మాత్రమే!

పిడిఎఫ్ అభ్యర్థులకు కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ జెఎసి మద్దతు

ప్రజాశక్తి-గుంటూరు

రాష్ట్రంలో ఈనెల 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రొగ్రెసివ్ డెమోక్రటిక్ ఫ్రంట్ అభ్యర్థులకు సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు జెఎసి ఆఫ్ స్టేట్ గవర్నమెంట్ కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయీస్ టీచర్స్ అండ్ వర్కర్స్ రాష్ట్ర చైర్మన్ ఎవి నాగేశ్వరరావు తెలిపారు. గురువారం స్థానిక యుటిఎఫ్ కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రం నుండి కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల పక్షాన తాము చేసిన ప్రతి పోరాటంలో వెన్నంటే ఉన్నది పిడిఎఫ్ ఎమ్మెల్సీలు మాత్రమేనని చెప్పారు. ప్రభుత్వాలు, ముఖ్యమంత్రులు మారుతున్నా

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎవి నాగేశ్వరరావు, ఇతర నాయకులు

కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు జీవితాల్లో మార్పులు రావట్లేదన్నారు. కనీస వేతనాలు అమలు కావట్లేదన్నారు. తాజాగా ఆప్కాస్ రద్దు చేస్తామని క్యాబినెట్‌లో నిర్ణయం చేయటాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని, ప్రైవేటు ఏజెన్సీలకు లాభం 2లో

WANTED
ప్రజాశక్తి దినపత్రిక
గుంటూరు సిటీ, మంగళగిరి, మాచర్ల లలో పనిచేసేందుకు సిబ్బంది కావలెను.
- గుంటూరు సిటీ - సబ్ ఎడిటర్లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్‌లు, విలేఖర్లు
- మంగళగిరి - డివిజన్ కో-ఆర్డినేటర్ / మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్
- మాచర్ల - డివిజన్ కో-ఆర్డినేటర్ / మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్
ఆకర్షణీయమైన వేతనం, అలవెన్సులు ఇవ్వబడును.
గుంటూరులో పనిచేయుటకు యాడ్ డిజైనర్ కావలెను
ప్రజాశక్తి కార్యాలయం
2/18, బ్రాడీపేట, గుంటూరు.
సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్: 94900 99 225

మణిపాల్‌కు ఎహెచ్‌పిఐ పురస్కారం

ప్రజాశక్తి-తాడేపల్లి

భారతదేశంలోని అసోసియేషన్ ఆఫ్ హెల్త్‌కేర్ ప్రొవైడర్స్ (ఎహెచ్‌పిఐ) ప్రతిష్టాత్మక ఎక్సలెన్స్ ఇన్ హెల్త్‌కేర్ అవార్డ్స్-2024ను ప్రకటించింది. ఈ అవార్డుల్లో మణిపాల్ విజయవాడ హాస్పిటల్ అత్యుత్తమ క్రిటికల్ కేర్ (అత్యుత్తమ సంరక్షణ) సేవల్లో విశేషంగా రాణించినందుకు 'ఎక్సలెన్స్ ఇన్ క్రిటికల్ కేర్ సర్వీసెస్' ప్రత్యేక పురస్కారాన్ని అందుకుంది. ఈ అవార్డును కేరళలోని కొచ్చిలో జరిగిన వేడుకలో అందజేశారు. మణిపాల్ ఆసుపత్రి అత్యున్నత స్థాయిలో అత్యుత్తమ వైద్య సంరక్షణ, అత్యాధునిక వైద్య పద్ధతులు, రోగులకు అంకితభావంతో సేవలు అందించడాన్ని గుర్తించి ఈ అవార్డు లభించింది. ఈ అవార్డును హాస్పిటల్ తరపున డాక్టర్ టి. శ్రీనివాస్ రావు (క్రిటికల్ కేర్ విభాగాధిపతి), డాక్టర్ ఉత్తమ్ శర్మ (మెడికల్ సూపరింటెండెంట్) స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మణిపాల్ ఆసుపత్రి రోగుల సంక్షేమం కోసం ఎప్పుడూ ముందుండి పనిచేస్తుందని, ఈ అవార్డు తమ ప్రయత్నాలను మరింత ప్రోత్సహిస్తుందని అన్నారు. మణిపాల్ హాస్పిటల్స్ విజయవాడ క్లస్టర్ డైరెక్టర్ డాక్టర్ సుధాకర్ కంటిపూడి మాట్లాడుతూ తమ వైద్య బృందం రోజూ అంకితభావంతో పనిచేస్తుందని, ఈ అవార్డు అత్యవసర వైద్య సేవల నాణ్యతను మరింత మెరుగుపరచడానికి తోడ్పడుతుందని తెలిపారు. ఈ అవార్డు అధునాతన వైద్య పరికరాలు, అనుభవం కలిగిన వైద్య బృందం, అత్యుత్తమ క్రిటికల్ కేర్ సేవలు అందిస్తున్నదనడానికి నిదర్శనంగా నిలుస్తోందని చెప్పారు.

బడ్జెట్ కేటాయింపుల్లో బీసీలకు ప్రాధాన్యమివ్వాలి : కేసన

ప్రజాశక్తి - మంగళగిరి

ఈ నెలలో జరుపబోవు శాసనసభ బడ్జెట్ సమావేశాలలో, జనాభాలో 52 శాతంగా ఉన్న వెనుకబడిన తరగతులైన బీసీల సంక్షేమం-అభివద్ధికి తగు ప్రాధాన్యత నిచ్చేలా చర్చించి,బడ్జెట్ రూపకల్పన జరపాలని ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు గురువారం ఒక ప్రకటనలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రస్థాయిలో ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఉన్నప్పటికీ, గత ప్రభుత్వం బీసీల సంక్షేమం కోసం బడ్జెట్లో కేటాయిం చిన నిధులను, తమ విధానపర మానస పుత్రికైన నవరత్నాలకు మళ్లించడంతో బీసీల అభివద్ధికి గండి పడిందన్నారు. ఆ గండి పూడ్చడానికి బీసీల పక్షపాతి తెలుగుదేశం పార్టీ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం మాత్రం అలాంటి తప్పులు పునరావృతం కానీయకుండా, బీసీల సంక్షేమ అభివద్ధి కోసం సంబంధిత మంత్రిత్వ శాఖ ద్వారా, బీసీ సబ్‌ప్లాన్‌తకు చట్టబద్ధత కల్పించి,ఆ మేరకు కేటాయించిన నిధులన్నింటినీ సక్రమంగా ఏడాదిలోపే ఖర్చు అయ్యేలా, సీఎం చంద్రబాబునాయుడు ప్రభుత్వం తగు జాగ్రత్తలు తీసుకోవాలని కేసన పేర్కొన్నారు.

వైసిపి నగర అధ్యక్షురాలిగా ఫాతిమా

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

వైసిపి నగర అధ్యక్షురాలిగా గుంటూరు తూర్పు సమన్వయకర్త నూరి ఫాతిమాను నియమిస్తూ ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్ ఆదేశాలు ఇచ్చారు. ఈ మేరకు గురువారం వైసిపి కేంద్ర కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది. కొద్ది నెలల క్రితం డిప్యూటీ మేయర్ వనమా బాల వజ్రబాబును నగర అధ్యక్షులుగా నియమించగా ఆయన అట్టహాసంగా ప్రమాణ స్వీకారం చేసిన కొద్ది రోజులకే తాడికొండ సమన్వయకర్తగా నియమించారు. దీంతో నగర వైసిపి అధ్యక్ష పదవికి పోటీఏర్పడింది. 32వ డివిజన్ కార్పొరేటర్ ఈచంపాటి వెంకటాచారిని నియమించాలని ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి ప్రతిపాదించగా నూరిఫాతిమాను నియమించాలని పలువురు జిల్లా నేతలు సూచించారు. దీంతో ఈ అంశం రెండు నెలలుగా పెండింగ్‌లో ఉంచారు. చివరికి బుధవారం జిల్లా నాయకులతో మాట్లాడిన వైఎస్ జగన్ గురువారం నిర్ణయం ప్రకటించారు.

ఏడుగురు అడ్మిన్ సెక్రెటరీలు సస్పెన్షన్‌కు ఆదేశం

పన్ను వసూళ్లలో వెనకబాటుపై కమిషనర్ చర్యలు

ప్రజాశక్తి-గుంటూరు

ఆస్తి పన్ను వసూళ్లలో నిర్లక్ష్యాన్ని సహించబోమని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు అన్నారు. గత వారం రోజుల్లో జీరో వసూళ్లు చేసిన ఏడుగురు అడ్మిన్ కార్యదర్శులను విధుల నుండి సస్పెండ్ చేయాలని, పర్యవేక్షణ లోపంపై నలుగురు రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని అదనపు కమిషనర్‌ను ఆదేశించారు. గురువారం జిఎంసి కౌన్సిల్ సమావేశ మందిరంలో రెవెన్యూ విభాగం అధికారులతో ఆస్తి పన్ను వసూళ్లపై కమిషనర్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సచివాలయాల వారీగా పన్ను వసూళ్ల గురించి తెలుసుకొని ఎం.నాగరాజు (14), డి.జయలక్ష్మి (7), ఎస్.కె.బి అరుణ్‌కుమార్ (154), జె.పవన్ కుమార్ (191), కె.కామేశ్వరరావు (163), షేక్ షబీన (40), జి.రేవంత్‌నాగసాయి (60) అడ్మిన్ కార్యదర్శులపై సస్పెన్షన్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లైన ఖజావలి, కాశయ్య, సుబ్బారావు, నాగరాజుకు షోకాజ్ నోటీసులు జారీకి ఆదేశించారు. నగరాభివృద్ధిలో ఆసి పన్ను వసూళ్లు ఎంతో కీలకమని, పన్ను వసూళ్లపై ప్రతి ఒక్కరూ ప్రత్యేక దృష్టి సారించాలని చెప్పారు. సమావేశంలో అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, డిప్యూటి కమిషనర్లు సి.హెచ్.శ్రీనివాసరావు, టి.వెంకటకృష్ణయ్య, ఆర్.ఓలు రవికిరణ్‌రెడ్డి, సాదిక్‌బాషా, రెహమాన్, మదన్‌గోపాల్, ఆర్‌ఐలు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్ శ్రీనివాసులు

మిర్చికి ధరివ్వకుంటే ఆందోళనే

షాప్ గుమస్తాలతో తూకాలు వేసి రైతులను మోసం చేస్తున్నారన్నారు. మరోవైపు వైపు మచ్చుక పేరుతో, కమీషన్ల పేరుతో విపరీతంగా దోపిడీ జరుగుతోందన్నారు. ఈ దోపిడీని అరికట్టాల్సిన విజిలెన్స్ అధికారులు ఆ బాధ్యతను మరచి చోద్యం చూస్తున్నారని విమర్శించారు. తెలంగాణ, కర్ణాటక, రాయలసీమ జిల్లా నుంచి సరుకు రావడంతో పాటు పల్నాడు, గుంటూరు జిల్లాలో మిర్చి రోజుకు 1.50 లక్షల టిక్కీలు యార్డుకు వస్తున్నాయన్నారు. ఇప్పటికే కోల్డ్ స్టోరేజీలో 20 లక్షల పైగా నిల్వ ఉన్న సరుకు కొనుగోలుకు నోచుకోలేదన్నారు. ఈ పరిస్థితిని సరిదిద్ది రైతుకు న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఏడాది కాలంలోనే ఆరుగురు వ్యాపారస్తులు.. రైతులకు డబ్బులు ఇవ్వకుండా పారిపోయారని తెలిపారు. బాధిత రైతులకు న్యాయం చేయాలన్నారు. ఈ సమస్యలను పట్టించుకోకుంటే ఉద్యమం తప్పదన్నారు. సమావేశంలో రైతుసంఘం జిల్లా కమిటీ సభ్యులు ఇమ్మడి రామారావు, రైతు నాయకులు జొన్నల కోటిరెడ్డి, కె.నాగేశ్వరరావు, కె.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

స్వల్పంగా పెరిగిన పట్టభద్ర ఓటర్లు

(మొదటి పేజీ తరువాయి)

ప్రకారం 3,46,529 మంది ఓటర్లు ఉండగా గత 40 రోజుల కాలంలో నమోదైన నూతన ఓటర్లతో కలిపి 3,47,116 మంది ఉన్నారు. మొత్తంగా 587 మంది పెరిగారు. ఎన్నికలకు సంబంధించి మొత్తం 483 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని ఆమె వివరించారు. మొత్తం ఆరు జిల్లాల కలెక్టర్లు జిల్లా ఎన్నికల అధికారులుగా వ్యవహరించనుండగా ఆరు జిల్లాల డిఆర్‌వోలు కూడా సహాయ రిటర్నింగ్ అధికారులుగా పనిచేస్తారు. మొత్తం 21 మంది నోడల్ అధికారులను నియమించారు. ఎన్నికల ప్రవర్తనా నియామవళి అమలుకు పర్యవేక్షణ బృందాలను, 24 ఫ్లయింగ్ స్కాడ్‌లను ఏర్పాటు చేశారు. ఈ ఎన్నికలకు 1444 బ్యాలెట్ బాక్సులు అవసరం అవుతాయని నిర్ధారించారు. ఈ మేరకు ఆయా పోలింగ్‌కేంద్రాలకు పంపుతున్నారు. ఎన్నికల సామగ్రి తరలింపు కోసం గుంటూరు ఎసి కళాశాలలో ఏర్పాటు చేస్తున్నారు. ఓట్ల లెక్కింపు కూడా వచ్చే నెల 3న ఎసి కళాశాలలోనే నిర్వహించనున్నారు.

రైతుసేవా కేంద్రాలకు పరుగు

(మొదటి పేజీ తరువాయి)

వీలుగా ప్రతి రైతు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వడ్డీలేని రుణాలు, పంటల బీమా పథకం, ఇన్‌పుట్ సబ్సిడీలు, సబ్సిడీపై ఎరువులు, విత్తనాలు, పురుగు మందులు వంటి వాటిని సహకార సంఘాలు, రైతుసేవా కేంద్రాల నుంచి పొందాలన్నా ఈ నంబరు తప్పనిసరి చేశారు. గత సోమవారం నుంచి జిల్లాలోని అన్ని రైతుసేవా కేంద్రాల్లో నమోదు ప్రక్రియ ప్రారంభమైంది.

ప్రతి రైతుకు సంబంధింత పాసుపుస్తకంలో ఉన్న వివరాల ఆధారంగా భూమి వివరాలతో కూడిన భూ ఆధార్ కార్డు జారీ చేయనున్నారు. ఇందుకు గాను రైతులు ప్రస్తుతం ఉన్న ఆధార్ కార్డుతో లింకు అయిన ఫోన్ నంబర్‌ను తీసుకువెళ్లాలి. ఒటిపి, బయోమెట్రిక్ ఆధారంగా ఈ ప్రక్రియ కొనసాగుతోంది. ప్రస్తుత ఆధార్ కార్డు జిరాక్స్, భూమి పట్టాదారు పాస్ పుస్తకం, మొబైల్ నంబరుతో రైతుసేవా కేంద్రాలకు రావాలని అధికారులు తెలిపారు. పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా యూనిక్ ఐడిపై రైతుల్లో చైతన్యం కల్పించాలని ప్రభుత్వం జిల్లా అధికారులకు సూచించింది. రైతులకు ప్రభుత్వ వ్యవసాయ పథకాలకు కీలకమని తెలియజేయాలని సూచించారు. ఉమ్మడి జిల్లాలో గత నాలుగు రోజుల్లో దాదాపు 60 వేల మంది తమ పేర్లు నమోదు చేసుకున్నారు. అయితే ఇందుకు సంబంధించిన సాఫ్ట్‌వేర్‌ను రూపకల్పన ప్రైవేటు సంస్థకు అప్పగించారు. దీనివల్ల భవిష్యత్తులో రైతులకు సంబంధించిన డేటా ప్రభుత్వం వద్ద ఉండటంతో పాటు ప్రైవేటు సంస్థల చేతుల్లోకి కూడా వెళ్తుందన్న భయం కొంత మందిలో లేకపోలేదు. అయితే ప్రభుత్వ పథకాలు, సదుపాయాలు, రాయితీల కోసం యూనిక్ ఐడి తీసుకోకతప్పడం లేదని రైతులు వాపోతున్నారు.

కార్పొరేట్, కేంద్రం వత్తిడితోనే యూనిక్ ఐడి

కార్పొరేట్ సంస్థలు ఇచ్చిన సూచనలతో కేంద్ర ప్రభుత్వం ఆదేశాలతో కంపెనీ వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు యూనిక్ ఐడి పేరుతో కొత్త పన్నాగం అమలు చేస్తున్నారనే అనుమానాలు ఉన్నాయని రైతు సంఘం జిల్లా కార్యదర్శి కంచుమాటి అజయ్‌కుమార్ అభిప్రాయపడ్డారు. గత ప్రభుత్వం కూడా భూమి సర్వే చేసి హక్కులకు నష్టం కలిగించే విధంగా ల్యాండ్ టైటిలింగ్ యాక్టు తెచ్చి రైతులను ఇబ్బంది పెట్టిందని గుర్తు చేశారు. ఈ చట్టాన్ని రద్దుచేస్తామని ప్రకటించిన కూటమి ప్రభుత్వం కొత్తగా యూనిక్ ఐడి పేరుతో భూముల సమాచారాన్ని రాబట్టుకుంటుందని తెలిపారు. ప్రభుత్వ చర్యలు రైతుల హక్కులను కూడా దెబ్బతీసే అవకాశం ఉందన్నారు.

అన్ని ఉద్యమాల్లోనూ మా వెన్నంటే ఉంది వారు మాత్రమే!

(మొదటి పేజీ తరువాయి)

చేకూర్చటానికే ఈ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని విమర్శించారు. కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు న్యాయం జరగాలంటే రెగ్యులరైజేషన్, ఎంటిఎస్ లాంటివి తీసుకురావాలి తప్ప మరలా వెనక్కి తీసుకెళ్లడం సరికాదన్నారు. గడిచిన ఆరేళ్ల కాలంలో కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల పోరాటాలలో అండగా ఉన్న పిడిఎఫ్ అభ్యర్థి కెఎస్ లక్ష్మణరావుకు కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. వివిధ విభాగాల్లో పనిచేస్తున్న విద్యుత్, మున్సిపల్, పంచాయతీ, 104, 108, మెడికల్, సమగ్ర శిక్ష, ఎన్‌హెచ్‌ఎం వివిధ ప్రభుత్వ విభాగాల్లో పనిచేస్తున్న అన్ని రకాల కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులందరూ పిడిఎఫ్ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేయాలి కోరారు. సమావేశంలో జిల్లా చైర్మన్ బి.లక్ష్మణరావు, జిల్లా సెక్రెటరీ జనరల్ బి.ముత్యాలరావు, వివిధ విభాగాల నాయకులు జి.నాగరాజు, పి.రమేష్‌బాబు, పి.శ్రీనివాసరావు, విజయ్, వై.శివశంకర్, షేక్.బాబు, హసన్ కమల్ పాల్గొన్నారు.

వృద్ధురాలిపై దాడి నగదు అపహరణ

ప్రజాశక్తి సత్తెనపల్లి రూరల్

ఒంటరిగా ఉన్న వృద్ధురాలిపై దాడి చేసి రూ.లక్ష రుపాయల నగదు అపహరించిన ఘటన సత్తెనపల్లి మండలం లక్కరాజుగార్లపాడులో గురువారం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన నారాయణమ్మ (80) కుటుంబ సభ్యులు పొలం పనులకు వెళ్లడంతో ఇంట్లో ఒంటరిగా ఉంది. దీన్ని పసి గట్టిన ఇద్దరు గుర్తుతెలియని యువకులు ఇంట్లోకి ప్రవేశించారు. లోపల గడియపెట్టి వద్ధురాలిని గొడకేసి బాది డబ్బులు ఇవ్వాల్సిందిగా బెదిరించారు. దీనితో భయాందోళనకు గురైన వద్ధురాలు పెట్టేలో డబ్బులు ఉన్నాయని చెప్పటంతో దుండగులు రూ.లక్ష రూపాయల నగదును తీసుకుని వృద్ధురాలిని నిర్బంధించి బయట నుంచి గడియ పెట్టి పారిపోయారు. దాడి ఘటనలో వద్ధురాలి తలకు గాయమైంది. సాయంత్రం కుటుంబ సభ్యులు ఇంటికి చేరుకోవటంతో ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

ప్రజాశక్తి - తెనాలి

కారు ఢీకొని వ్యక్తి గాయపడిన ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం స్థానిక పాండురంగపేటకు చెందిన ముక్కామల మధుబాబు స్కూటీపై వెళుతుండగా ఫ్లైఓవర్ వంతెనపై ఎదురుగా వచ్చిన కారు ఢీ కొట్టడంతో గాయాలపాలయ్యాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు త్రీ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మహిళ అదశ్యంపై కేసు

ప్రజాశక్తి - తెనాలి

వివాహిత అదశ్యం పై కేసు నమోదైంది. పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. పట్టణ మారిస్‌పేట సీఎం కాలనీకి చెందిన ఆయేషా గత నెల 31వ తేదీన చికెన్ తీసుకొస్తానని చెప్పి ఇంటి నుండి వెళ్లి తిరిగి రాలేదు. ఇన్నాళ్లు గాలించినా ఫలితం లేకపోవడంతో కుటుంబసభ్యులు పోలీసులను ఆశ్రయించగా త్రీ టౌన్ పోలీసులు గురువారం కేసు నమోదు చేశారు.

మావోయిస్టులపై మారణకాండ అమానుషం

ప్రజాశక్తి-సత్తెనపల్లి

దేశ ప్రజలు రాక్షసత్వం వైపా? మానవత్వం వైపా? తెలుసుకోవాల్సిన సమయం ఆసన్నమైందని సిఎల్ సి పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు వంకాయలపాటి ప్రభాకర్ అన్నారు. ఇటీవల చతిస్గడ్ లో జరిగిన మారణకాండ ను గురువారం ఒక ప్రకటనలో ఆయన తీవ్రంగా ఖండించారు. మధ్య ప్రదేశ్ లో, చతిస్గడ్ అంబుజిమడ్ ప్రాంతాలలో జరుగుతున్న అమానుషం దారుణం మారణకాండ తో కూడిన రాక్షసత్వం ఒకవైపు, దేశభక్తులుగా మరోవైపు దేశ సంపద పరిరక్షణ కోసం ఉద్యమ శక్తుల అండతో ఆదివాసీలు జరుపుతున్న దేశభక్తి యుత పోరాటం మరోవైపు ఉన్నాయని అన్నారు. దేశంలో ఇటీవల జరుగుతున్నటువంటి సంఘటనలు తీవ్ర బాధను, ఆందోళనను ఆవేదనను కలిగిస్తున్నాయని ఆయన అన్నారు. ఆపరేషన్ కగార్ పేరుతో మధ్య భారత దేశం అంబుజ్మడ, చతిస్గడ్ దండకారణ్య ప్రాంతాలలో వేలాది సైనికలు మోహరించబడి జరుగుతున్న మారణకాండ చూస్తుంటే తీవ్ర ఆందోళన కలిగిస్తుందని అన్నారు. ఈ మారణ కాండను సిఎల్సి పలనాడు జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తుందని ఆయన ఆ ప్రకటనలు తెలిపారు.

యానిమేటర్‌పై జిల్లా అధికారి విచారణ

ప్రజాశక్తి - దుగ్గిరాల

మండలంలోని చింతలపూడి గ్రామానికి చెందిన యానిమేటర్ డ్వాక్రా గ్రూపులోని సభ్యుల వద్ద అక్రమంగా డబ్బులు వసూలు చేస్తుందని ముఖ్యమంత్రి కార్యాలయానికి అందిన ఫిర్యాదు మేరకు జిల్లా ఉన్నతి కోఆర్డినేటర్ పున్నారావు గురువారం విచారణకు చింతలపూడి గ్రామం వచ్చారు. గ్రామంలోని 29 గ్రూపుల వారితో సమావేశం నిర్వహించారు. మహిళలకు ఫిర్యాదు లోని అంశాలను చదివి వినిపించారు. డ్వాక్రా యానిమేటర్ లోన్లు ఇప్పించి కమిషన్ తీసుకుంటుందని ఫోటోలకు డబ్బులు వసూలు చేస్తుందని సమావేశానికి ఆలస్యంగా వచ్చిన వారి నుండి మరో మహిళా ద్వారా డబ్బులు వసూలు చేస్తుందని ఫిర్యాదులో పేర్కొన్నారు. మహిళలనుండి ఫిర్యాదులను వ్రాత పూర్వకంగా తీసుకున్నామని సిఎం కార్యాలయానికి నివేదిక అంద చేస్తామని, వారు నిర్ణయం తీసుకుంటారన్నారు.ఏపిఎం జి సురేష్‌తో కలిసి కుమార్‌తో కలిసి పున్నారావు విచారణ నిర్వహించారు. వారం రోజుల్లో సీఎం కార్యాలయానికి నివేదిక అందించవలసి ఉంటుందని తెలిపారు.

యానిమేటర్లతో సమావేశం నిర్వహిస్తున్న అధికారులు

మహారాజశ్రీ నరసరావుపేట ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
S.O.P NO: 3/2025

పెరుమాళ్ల గౌరీ శిరీష @ శిరీష ....పిటిషనరు
ఎదిరి
గుడిమెట్ల లక్ష్మి వగైరాలు ......ప్రతివాదులు

పబ్లిక్ నోటీస్

పై నెంబరున పిటిషనరు ప్రతివాదులపై తన తండ్రి అయిన పెరుమాళ్ళ సూర్యనారాయణ గారి మరణానంతరం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము నుండి రావలసిన బెన్ఫిట్ లను గురించి పల్నాడు జిల్లా కలెక్టర్, తహశీల్దార్ చిలకలూరిపేట రెవెన్యూ కార్యాలయము లకు అర్జీ దాఖలు చేసి ఉండగా శ్రీ కోర్టు వారి నుండి Succession సర్టిఫికెట్ పొందవలసినదిగా చెప్పినందున ఎవరికైనా ఎట్టి అభ్యంతరములు ఉన్న యెడల పై కోర్టు వారి ఎదుట ది. 10-03-2025 న ఉదయం 10:30 గం. ని.లకు లగాయతు స్వయంగా కానీ అడ్వకేట్ ద్వారా కానీ హాజరై తెలుపుకొనగలరు. లేని యెడల శ్రీ కోర్టు వారిచే పై వాజ్యము చట్ట ప్రకారం తీర్మానం చేయబడునని తెలియజేయడమైనది.

శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం ..

వాయిదా ది.10-03-2025

ఇట్లు
జి.వి. సుబ్రహ్మణ్యం
పిటిషన్ తరపు న్యాయవాది,
నరసరావుపేట,
సెల్ నెం. 8309594090

బహిరంగ నోటీసు

నా క్లయింటు అయిన డా॥ వేమూరి శేషగిరిరావు తండ్రి లేటు ఉమామహేశ్వరరావు, కొత్తపేట, తెనాలి వారి నుంచి సంజాయిషీ పొంది తెలియజేయునది ఏమనగా ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని తెనాలి ఎస్ఆర్ఓ 6381/2008 స్థిరాస్తి హక్కు విడుదల దస్తావేజు ద్వారా వేమూరి ఉమ గార్కి వారి తండ్రి మరియు సోదరి గార్ల నుచి పొందిన 489 1/2 చ॥గజాలను వారి తండ్రిగారు సొసైటీ నెం. 13/2006 ద్వారా ఛారిటబుల్ కార్యక్రమాన్ని తలపెట్టినందున వారికి వేమూరి ఉమ గారు భవిష్యత్‌లో స్థాపించే ఆర్థోటిక్స్ సంస్థకు ఉమ గారి పేరు పెట్టాలనే షరతుతో చ॥గ॥ కేవలం 100/-లకు విక్రయించుటకు 7-4-2022 న ఒక విక్రయ అగ్రిమెంటు వ్రాసుకొనడ మైనది. దాని ప్రకారం ఈ రోజు అనగా ది. 13-2-2025 నుంచి మరో ఏడు రోజుల్లో రిజిస్ట్రేషన్ చేయించుకొనుటకు సిద్ధపడినందున ఎవరికైనా ఎట్టి అభ్యంతరాలున్నా నేటి నుంచి 7 రోజులలోగా తెలియజేయవలసినది.

షెడ్యూలు

గుంటూరు డి॥ తెనాలి ఈస్ట్ సబ్ డి॥ తెనాలి మున్సిపల్ ఎక్స్‌టెన్షన్ ఏరియాలో చేరిన తెనాలి గ్రామ డి. నెం. 47/2 రు య.0.99 ట్లలో చ॥గ॥ 489 1/2 లు లేక చ.మీ. 409.21 ర్లు గల ఖాళీ నివేశన స్థలమునకు హద్దులు :
తూర్పు :18 లింకుల వెడల్పు గల నడవ హద్దు : లి. 91లు
దక్షిణం : గుడిమెళ్ళ వెంకటేశ్వరరెడ్డి భూమి హద్దు : లి. 120లు
పడమర : సర్కారు డొంక హద్దు లి. 91లు
ఉత్తరం : చ॥ గ॥ 5లు వెడల్పు గల జాయింట్ నడవ మద్దు - లి. 104లు
ఈ నాలుగు హద్దుల మధ్య చ.గ. 489 1/2లు లేక 409.21 చ.మీ.ల ఖాళీ నివేశన స్థలం.
ఈ స్థలం డి.నెం. 31-7-2 సమీపమున కలదు.

నన్నపనేని మాధవరావు,
అడ్వకేట్,
ఎన్‌విఆర్ కళ్యాణ మండపం రోడ్డు,
కొత్తపేట, తెనాలి.
సెల్ :

ఒరిజినల్ పాస్ పోర్ట్ పోయినది
పాస్ పోర్ట్ నెం: G1160042.

గుంటూరు జిల్లా, తాడేపల్లి, ప్రకాష్ నగర్, క్వారీ రోడ్, నియర్ UPHC సెంటర్, డోర్ నెం 14-456 కాపురస్తులు వేముల శ్రీనివాస రావు గారి భార్య పొలమరశెట్టి ఉమాదేవి అలియాస్ వేముల ఉమాదేవి వారి ద్వారా సంజాయిషి పొందిన పిమ్మట యావన్మందికి తెలియజేయునది ఏమనగా

నా యొక్క క్లయింట్ అయిన పొలమరశెట్టి ఉమాదేవి అలియాస్ వేముల ఉమాదేవి ది.04-02-2025 వ తేదిన పాస్ పోర్ట్ జీరాక్స్ తీసుకొను నిమిత్తం ఇంటి వద్ద నుంచి తాడేపల్లి కి ఆటోలో వెళుతున్నప్పుడు మార్గ మద్యంలో నా క్లయింట్ యొక్క ఒరిజినల్ పాస్ పోర్ట్ పోయినది, పాస్ పోర్ట్ నెం:**G1160042**. సదరు పాస్ పోర్ట్ కోసం ఎంత వెతికనను దొరకలేదు. కావున సదరు ఒరిజినల్ పాస్ పోర్ట్ ఎవరికైనను దొరికినచో ఈ క్రింది అడ్రెస్స్ నకు తెలియపరచగలరు. అట్లు కానీ పక్షములో ఎవరైన ఏ విధమైన అన్యాక్రాంతము చేసినచో మేము తీసుకొను చట్టపరమైన చర్యలకు మీరే బాధ్యులు.

మంగళగిరి,
తారీఖు : 13-02-2025.

బుల్లా చందు, B.Tech, B.L.
బుల్లా రమేష్ బాబు, B.A., L.L.B
అడ్వకేట్ & నోటరి,
గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్
డోర్ నెం:5-517, రాజీవ్ సెంటర్,
మంగళగిరి, గుంటూరు జిల్లా,
సెల్ : 9394076578

మహారాజశ్రీ నరసరావుపేట ప్రిన్సిపల్ సివిల్‌జడ్జి (జూనియర్ డివిజన్)
O.S. No. 435/2023

బూర్లగడ్డ మోహనరావు ....వాది
వర్సెస్
వక్కలగడ్డ నాగమణి మరికొందరు ....ప్రతివాదులు

వక్కలగడ్డ నీరజ, తండ్రి : జగన్నాధ పున్నారావు, వయస్సు 33 సం॥లు, డోర్ నెం. 7-9-80, నరసరావుపేట, పల్నాడుజిల్లా. సెల్ : 9849350920.

మా క్లయింటు దాఖలు చేసిన పై నెంబరు దావాలో మీ తల్లిగారు, అన్నగారు శ్రీ కోర్టువారు జారీ చేసిన నోటీసులు తీసుకొని న్యాయవాది ద్వారా వాదన దాఖలు చేసియున్నారు. కాని వారితో పాటు మీకు కూడా అనేక పర్యాయములు నోటీసులు జారీ చేసినప్పటికీ ఆ నోటీసులన కావలనని తీసుకొనకుండా కాలయాపన చేయుచుండగా శ్రీ కోర్టువారి ఆదేశానుసారం ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియపర్చడమైనది. పై నెంబరు దావాను ది. 06-03-2025వ తేదీన ఉదయం 10-30 గం.లకు పై కోర్టువారి ఎదుట మీరు స్వయంగా గానీ, మీ తరపు న్యాయవాది ద్వారా గానీ మీ వాదన వినిపించుకొన వలసినదిగా కోర్టువారు ఈ ప్రకటన జారీ చేసినారు.

(కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదాతేది : 06-03-2025

ఇట్లు
కట్టా నారపరెడ్డి, న్యాయవాది,
నరసరావుపేట, పల్నాడుజిల్లా.
సెల్ : 9440577926, 8309088434

నోటీసు
మహారాజశ్రీ బాపట్ల, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
LA. No.63/2024 IN O.S. 144/12

ఉపద్రష్ట సత్యభామ (Died on 27-01-2016) మరియు నలుగురు .... పిటీషనరు
ఎదిరి
శ్రీ మేకల వెంకటరావు మరియు ఇద్దరు
.... రెస్పాండెంట్లు / ప్రతివాదులు

టు
శ్రీ మేకల వెంకటరావు, S/o మేకల రామారావు, రంగాబొమ్మ దగ్గర, ఇ/o వెంకటేశ్వర భవన్, జి.బి.సి రోడ్డు, పొన్నూరు, గుంటూరు జిల్లా-522 124.

పై కోర్టులో పై నంబరు పిటీషనులోని పిటీషనర్లు మీ మీద పై తెల్పిన శ్రీ కోర్టులో దాఖలు చేసియున్న ఓ.యస్.నెం.144/2012 దావాను రెస్టోరు చేయుటలో కలిగిన ఆసల్యమును శ్రీ కోర్టు వారిని మన్నించి సదరు దావాను రెస్టోరు చేయుటకు తమకు అవకాశం కల్గించమని పిటీషను దాఖలు చేసియున్నారు. సదరు పిటీషనులో మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల 2025 సం॥ మార్చి నెల 12వ తారీఖున ఉదయం 10 గం॥ లకు నేరుగా గాని లేదా మీ న్యాయవాది ద్వారా కాని పై కోర్టులో హాజరై శ్రీ కోర్టు వారితో మనవి చేసుకొనవలసినది. లేని యెడల సదరు విషయమై మీ పరోక్షంలో విచారించి తీర్మానం చేయుదురని ఈ పబ్లికేషన్ ద్వారా శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు తెలియచేయడమైనది.

వాయిదా తేది మరియు మీరు హాజరు కాబడవలసిన తేది: 12-03-2025 ఉదయం : 10.00 గం॥లకు

బాపట్ల,
తేది. 13-02-2024

రామప్రభు మాడభూషి,
పిటీషనర్ల తరపు న్యాయవాది పొన్నూరు,
సెల్ నెం. 9849843562

దావా సమన్లు
మహారాజశ్రీ గుంటూరు 3వ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో
ఓ.యస్.నెం.1517/2023

బిట్వీన్:
నారిశెట్టి కోటేశ్వరరావు. .... వాది
మరియు
బప్పి సత్తార్. .... ప్రతివాది

టు,
బప్పి సత్తార్, తండ్రి.లేటు బప్పి అల్తాఫ్, నివాస డోర్ నెం.4-16-529,పి.యస్.నగర్, అరండల్ పేట, గుంటూరు సిటీ.

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు పై కోర్టు నుండి దావా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సమన్లు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ది:07-03-2025 కి వాయిదా వేసినారు.కావున ఆ రోజున ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ లేక మీ వకీలు గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే చట్ట ప్రకారం తీర్మానించ బడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా తేది:07-03-2025

కె.సిద్దావలి,
వాది తరపు అడ్వకేట్,
9వలైను నెహ్రూ నగర్, గుంటూరు.
సెల్:7386742939

మహారాజశ్రీ అదనపు సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) కోర్ట్,నరసరావుపేట..
I.P 16/2023

జమ్ముల ప్రభాకరరావు .... పిటిషనర్
V/S
మల్లాది నాగేశ్వరరావు & వగైరాలు .. రెస్పాండెంట్స్

To,
R 27) కట్టా హరిబాబు S/o కృష్ణమూర్తి R/o నవోదయ నగర్, నరసరావుపేట, పల్నాడు జిల్లా.
R 32) ఎం. వెంకటేశ్వర్లు C/o బొబ్బల శివ ప్రసాదరావు R/o రామిరెడ్డిపేట, రాఘవేంద్ర టవర్స్ ఎదురు లైను, నరసరావుపేట, పల్నాడు జిల్లా.
R 45) తూము లీల మస్తాన్ రావు, R/o మహాలక్ష్మి నగర్, ఎన్.జి.ఓ కాలనీ దగ్గర, నరసరావుపేట, పల్నాడు జిల్లా.
R 67) పరిటాల చిరంజీవి R/o గోళ్లపాడు గ్రామం, ముప్పాళ్ల మండలం, పల్నాడు జిల్లా.
R 70) వంకాయలపాటి కోటి లింగయ్య S/o శివరామకృష్ణయ్య R/o పొనుగుపాడు గ్రామం & పోస్ట్ ఫిరంగిపురం మండలం, గుంటూరు జిల్లా.
R 89) బండ్ల రవితేజ R/o రాము హైట్స్, ప్రకాష్ నగర్, జూపల్లి సెంటర్, నరసరావుపేట,పల్నాడు జిల్లా.
R 105) శీలంనేని సదాశివరావు R/o కాకతీయ స్కూల్ దగ్గర, పెదకూరపాడు, పల్నాడు జిల్లా.
R 107) బండి చలపతిరావు R/o ఎన్.జి.ఓ కాలనీ, కొండ్రగుంట అపార్ట్మెంట్ మెయిన్ రోడ్డు, నరసరావుపేట, పల్నాడు జిల్లా.
R 108) పాతూరి శ్రీధర్ S/o సీతా రామాంజనేయులు, R/o పొనుగుపాడు గ్రామం & పోస్ట్ ఫిరంగిపురం మండలం, గుంటూరు జిల్లా.
R 116) కుందూరు సీతారావమ్మ W/o రామారావు, C/o గుంటుపల్లి రమణ బాబు, మసీదు దగ్గర, బరంపేట, నరసరావుపేట, పల్నాడు జిల్లా.
R 120) దండమూడి శిరీష W/o రామబ్రహ్మం, R/o మహాలక్ష్మి నగర్, పెద్ద చెరువు, నరసరావుపేట, పల్నాడు జిల్లా.

సదరు పై నెంబరు పిటిషన్ లో పిటిషనర్ మీకు శ్రీ కోర్టు వారి ద్వారా, పోస్టల్ ద్వారా ఎన్నిసార్లు నోటీసు పంపించిననూ మీరు నోటీసు తీసుకొనని కారణంగా శ్రీ కోర్టు వారు ఈ పేపరు ప్రకటన తెలియజేయవలెనని ఉత్తర్వులు జారీ చేసి మీ నోటీసు నిమిత్తం ది.5-03-2025 కు వాయిదా వేసి ఉన్నారు. సదరు వాయిదా తేదీన ఉదయం 10:30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా కానీ, న్యాయవాది ద్వారా కానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొన వలెను. లేని యెడల మీ పరోక్షమందు తీర్మానించ బడునని ఇందు మూలంగా తెలియజేయడ మైనది.

శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం

వాయిదా ది.5-03-2025

ఇట్లు.
కె.ఆనంద్ కుమార్,
న్యాయవాది,
నరసరావుపేట, పల్నాడు జిల్లా.

సమన్లు
IN THE COURT OF THE III ADDL. CIVIL JUDGE(JUNIOR DIVISION)::GUNTUR
E.P No: 234 / 2018 in O.S No: 492 / 2007

Between:
Bokkisam Anuradha ..... DHR
And
Alapati Ram Babu & Another.......JDRS

To,
JDR-1: Alapati Ram Babu,S/o. Sriramulu,
JDR-2: Alapati Anjana Devi,D/o.Rambabu,
Both are R/o.Door No: 12-26- 43, Opp.Kanyaka Towers, Silamvari Street, Kothapet, Guntur.

పై నెంబరు ఇ.పి లో జె.డి.ఆర్స్ అయిన మీకు పై కోర్టు నుండి ఎన్ని పర్యాయములు నోటీసులు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు నోటీసులును ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని శ్రీ కోర్టు వారు ది:28-02-2025కి వాయిదా వేసినారు. కావున వాయిదా రోజున ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ లేక మీ వకీలు గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుసుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే చట్ట ప్రకారం మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా తేది:28-02-2025

కిడాంబి దేవరాజన్,
శివరాజు శ్రీనివాస రావు,
డి.హెచ్.ఆర్ తరపు అడ్వకేట్స్,
2/1 అరండల్ పేట గుంటూరు.

మహారాజశ్రీ అదనపు సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) కోర్ట్, నరసరావుపేట..
I.P 16/2023

జమ్ముల ప్రభాకరరావు .... పిటిషనర్
V/S
మల్లాది నాగేశ్వరరావు & వగైరాలు .. రెస్పాండెంట్స్

R3) చందు బాబురావు S/o రామారావు, Plot No:401, G.P Pearl అపార్ట్ మెంట్, 2 వ లైను, వికాస్ నగర్, గుంటూరు టౌన్, గుంటూరు జిల్లా.

సదరు పై నెంబరు పిటిషన్ లో పిటిషనర్ మీకు శ్రీ కోర్టువారి ద్వారా, పోస్టల్ ద్వారా ఎన్నిసార్లు నోటీసు పంపించిననూ మీరు నోటీసు తీసుకొనని కారణంగా శ్రీ కోర్టు వారు ఈ పేపరు ప్రకటన తెలియజేయ వలెనని ఉత్తర్వులు జారీ చేసి మీ నోటీసు నిమిత్తం ది.5-03-2025 కు వాయిదా వేసి ఉన్నారు. సదరు వాయిదా తేదీన ఉదయం 10:30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా కానీ, న్యాయవాది ద్వారా కానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొన వలెను. లేని యెడల మీ పరోక్షమందు తీర్మానించ బడునని ఇందు మూలంగా తెలియజేయడమైనది.

(కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదాతేది : 05-03-2025

ఇట్లు.
కె.ఆనంద్ కుమార్, న్యాయవాది,
నరసరావుపేట, పల్నాడు జిల్లా

దస్తావేజులు పోయినవి

మా క్లయింటు చిలకలూరిపేట వాస్తవ్యురాలు నక్కా కుమారి భర్త లేటు వెంకటేశ్వర్లు గారినుండి సమాచారంపొంది యావన్మందికి తెలియజేయునది...

మా క్లయింటు భర్త లేటు నక్కా వెంకటేశ్వర్లు, వీరి తల్లిదండ్రులు కోటయ్య, ఈశ్వరమ్మ, సోదరుడు చిన భిక్షాలుకు సంబంధించిన చిలకలూరిపేట సబ్ రిజిస్ట్రారు వారి కార్యాలయములో రిజిష్టరుకాబడిన ఒరిజినల్ దస్తావేజులు 1) నెం.35/1978రు, తేదీ. 31-05-1978, 2) 20/2000రు, తేదీ.04-01-2000రు, 3) నెం.21/2000, తేదీ.04-01-2000. మా క్లయింటు ది.12-02-2025వ తేదీన చిలకలూరి పేట కళామందిర్ సెంటర్లో ఫోటోస్టాట్ కు వచ్చి ఇంటికి వెళ్ళు సమయములో మార్గమధ్యములో పోయినవి. సదరు దస్తావేజుల గురించి వెతికిననూ లభించలేదు. దొరికిన వారు ఈ క్రింది చిరునామాకు అందజేయ గలరు.

చిలకలూరిపేట
తేదీ : 12-02-2025

ఇట్ల
నక్కా రమేష్ బాబు,
శ్రీమతి కోటేశ్వరమ్మ, న్యాయవాదులు,
పాత గవర్నమెంటు హాస్పిటల్ ఎదురు,
చిలకలూరిపేట
సెల్ నెం. 9848850512, 9441276128

GENARAL NOTICE
మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ (సీనియర్ డివిజన్) జడ్జి కోర్ట్ :: గుంటూరు
S. O. P. No. 7/ 2025

చావల సుభాషిని మరియు ఇతరులు ...పిటిషనర్స్
వర్సెస్
1) టెక్ మహీంద్రా ప్రైవేట్ లిమిటెడ్., ముంబై
2) లింక్ ఇన్ టైమ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్,
.... రెస్పాండెంట్స్

పై ఉదాహరించిన S. O. P. నందు 1 వ పిటిషనర్ కి భర్త గారు మరియు ఇతర పిటిషనర్స్ కి తండ్రి గారైన చావల వెంకట స్వామి గారు జీవించి వున్నా కాలంలో 1వ రెస్పాండంట్ వారి కంపెనీలో షేర్స్ (Folio No. 0001175, Certificate No. 418, 3254 గల 940 షేర్స్ కొనుగోలు చేసి మరణించిన దరిమల వారి వారసులు సదరు షేర్స్ నిమిత్తం వారసత్వ సర్టిఫికెట్ కొరకు పిటిషన్ దాఖలు చేయగా సదరు శ్రీ కోర్ట్ వారి ఉత్తర్వుల ప్రకారం ఈ జనరల్ నోటీసు ద్వారా తెలియపరచుచున్నాము, కనుక సదరు పిటిషన్ పై ఏమైనా అక్షపణలు వున్న యడల, అక్షేపనలు వున్న వారు సదరు పై ఉదాహరించిన శ్రీ కోర్ట్ వారి ఎదుట ది: 28-02-2025 న హాజరై వారికీ గల అక్షేపణలు తెలుపకోనగలరు.

వాయిదా - 28-02-2025

చేబ్రోలు సత్యనారాయణ (బాలాజీ),
పిటిషనర్స్ తరపు అడ్వకేట్, గుంటూరు.
సెల్ : 9247111252

IN THE COURT OF THE JUNIOR CIVIL JUDGE : PIDUGURALLA
E.P. No. 8/2024 in O.S. No. 225/2019

బిట్వీన్ :
కందుకూరి విజయలక్ష్మి .... DHR
మరియు
కొనకండ్ల కాశీ రామారావు .... JDR

పై E.P. లోని JDR కు కోర్టు ద్వారాను మరియు రిజిష్టరు పోస్టు ద్వారాను పలుమార్లు E.P. నోటీసులు పంపినను JDR తీసుకొనక కాలయాపన చేయుచున్నాడు. మరియు గత కొంతకాలంగా ఇక్కడ ఉండట లేదని రిపోర్టు వచ్చినందున పై కోర్టువారు ఈ పేపరు ప్రకటన ద్వారా E.P. నోటీసులు JDR కి అందజేయవలసినదిగా ఆర్డరు వేసినారు. కావున ది. 28-2-2025న ఉదయం 10-30 గం.లకు పై కోర్టుకు మీరుగానీ, మీ అడ్వకేటుగారు హాజరై మీ ఆక్షేపణలు తెలుపు కొనవలెను. లేనియెడల సదరు E.P. ని మీ పరోక్షమందు తీర్మానించబడును.

ఇట్లు
పెండేల చంద్రకళ,
అడ్వకేట్, పిడుగురాళ్ళ.
సెల్ : 9440668769.

IN THE COURT OF THE JUNIOR CIVIL JUDGE : PIDUGURALLA
I.A. No. 9/2020 in O.S. No. 4/2020

బిట్వీన్ :
కందుకూరి సుబ్బారావు .... వాది
మరియు
D1 M/s శ్రీ లలిత జువలర్స్ ఇట్స్ రిప్రజెంటివ్ కూనాగు భాస్కరరావు ... ప్రతివాదులు
D2 కూనాగు భాస్కరరావు, తండ్రి : శ్రీ రంగయ్య
D3 కూనాగు రవి ప్రసాద్ తండ్రి : శ్రీ రంగయ్య
D4 భావనాశి ఆంజనేయులు తండ్రి : లక్ష్మీ నరసింహ
D5 కూనాగు సునంద భర్త : కూనాగు భాస్కరరావు
R/o Piduguralla Town & Mandal, Palnadu District - 522413.

పై దావాలోని ప్రతివాదులు అయిన D1 & D2 మరియు D5 రిజిష్టరు పోస్టు ద్వారాను మరియు కోర్టు ద్వారాను పలుమార్లు దావా సమన్లు, ఐ.ఏ. నోటీసులు పంపినను D1&D2 మరియు D5 గత కొంతకాలంగా ఇక్కడ ఉండటం లేదని రిపోర్టు వచ్చినందున పై కోర్టువారు ఈ పేపరు ప్రకటన ద్వారా దావా సమన్లు మరియు ఐ.ఏ. నోటీసులు అందజేయవలసినదిగా ఆర్డరు వేసినారు. కావున ది. 3-3-2025వ తేదీ ఉదయం 10-30 గం.లకు కోర్టుకు మీరు కానీ మీ అడ్వకేటు గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొన వలెను. లేనియెడల సదరు దావాను మీ పరోక్షమున తీర్మానించబడును.

ఇట్లు
పెండేల చంద్రకళ,
అడ్వకేట్, పిడుగురాళ్ళ.
సెల్ : 9440668769.

NOTICE
IN THE COURT OF THE HON'BLE II ADDL.DIST.JUDGE:: GUNTUR
I.A.No.1096/2024 ,I.A.No.1097/2024 and I.A.No.1098/2024 in O.S No:411/ 2017

Between:
Battula Venkatravamma and Others
.... Petitioners/Plaintiffs
And
Battula Venkatramaiah and Others
.....Respondents/ Defendants

To.
R-8: Battula Lingamma, W/o. late Nageswara Rao,
R-9: Gurram Venkayamma,W/o.Venkata Rao, R/o.Gurazala(town&Md), Palnadu Dist.
R-10: Gurram Sangeetha,W/o. Siva,
R-11: Battula Venkateswarlu, S/o.Nageswara Rao, R-8 , R-10&R-11 are R/o. Rukmini Puram(Vil), Machavaram(Md), Palnadu Dist.

పై నెంబరు దావాలోని ఐ.ఎ.పిటీషనులలో 8నుండి11వ రెస్పాండెంట్లు/ ప్రతివాదులు అయిన మీకు పై కోర్టు వారి నుండి ఎన్ని పర్యాయములు నోటీసులు పంపించినను మీకు ముట్టనందున ఈ పేపరు ప్రకటన ద్వారా మీకు నోటీసులు తెలియజేయమని శ్రీ కోర్టు వారు ది:21-02-2025 కి వాయిదా వేసినారు.కావున ఆ రోజున ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ లేక మీ వకీలు గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే చట్ట ప్రకారం తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా తేది:21-02-2025

వి.పాపారావు,
టి.త్రిపుర సుందరి,
పిటీషనర్లు/వాదులు తరపు అడ్వకేట్స్,
5/1బ్రాడీపేట, గుంటూరు.

8న జాతీయ లోక్అదాలత్

ప్రజాశక్తి - మాచర్ల

స్థానిక కోర్టు ఆవరణలో వచ్చేనెల 8వ తేదిన జాతీయ లోక్ అదాలత్‌ను నిర్వహిస్తున్నట్లు మండల సేవాధికార కమిటీ చైర్మన్, న్యాయమూర్తి ఎస్.శ్రీనివాసకళ్యాణ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. లోక్ అదాలత్‌లో అన్ని రకాల సివిల్ కేసులు, భరణం, గృహ హింస కేసులు, బ్యాంక్ కేసులు, రాజీ చేయదగిన క్రిమినల్ కేసులు, ముందుస్తు రాజీ చేసుకోదల్సిన కేసుల్లో ఇరు పక్షాల మధ్య సామరస్య పూర్వకంగా రాజీ చేసి పరిష్కరిస్తామని తెలిపారు. మాచర్ల న్యాయస్థానాల పరిధిలోని కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని న్యాయమూర్తి కోరారు.

మహాశివరాత్రికి ఆర్టీసీ 58 ప్రత్యేక బస్సులు

ప్రజాశక్తి- మాచర్ల

ఈనెల 26న జరగనున్న మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మాచర్ల ఆర్టీసీ డిపో నుండి వివిధ శైవ క్షేత్రాలకు 58 ప్రత్యేక బస్సులను నడపనున్నట్లు మాచర్ల డిపో మేనేజర్ బత్తుల వీరస్వామి తెలిపారు. గురువారం స్థానిక డిపో మేనేజర్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ మాచర్ల నుండి శ్రీశైలం క్షేత్రానికి 20 బస్సులు, కృష్ణా నది తీరాన రెంటచింతల మండలం సత్రశాలకు 36 బస్సులు, మన్నేపల్లికి 2 బస్సులు, దైదకు 3 బస్సులు, తేరాలకు 1 బస్సు ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు. టికెట్ ధరల్లో పెరుగుదల ఏమీ ఉండదని చెప్పారు.

ఆటోల్లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించొద్దు

ప్రజాశక్తి- మాచర్ల రూరల్

వాహనాలను నిర్లక్ష్యంగా నడపొద్దని, ఆటోల్లో ప్రయాణికులను పరిమితికిమించి ఎక్కించుకోవద్దని మాచర్ల మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ శేషిరెడ్డి, అర్బన్ సిఐ ప్రభాకర్ హెచ్చరించారు. రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా గురువారం స్థానిక బస్టాండ్ సెంటర్లో ఆటో డ్రైవర్లకు రహదారి భద్రతపై అవగాహన కల్పించారు. మద్యం సేవించి వాహనాలు నడపొద్దన్నారు. డ్రైవింగ్ లైసెన్సు తప్పనిసరిగా కలిగి ఉండాలని చెప్పారు. ట్రాఫిక్ నియమాలు పాటించాలని, ఆటోల్లో సౌండ్ బాక్సులు తీసివేయాలని, స్టీరింగ్ పక్కన ప్రయాణికులను ఎక్కించుకో వద్దని జాగ్రత్తలు చెప్పారు. ఆటోల్లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవడం వల్లే ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. రోడ్డు భద్రతా నిబంధనలు అతిక్రమిస్తే తీసుకునే చట్టపరమైన చర్యలను వివరించారు. కార్యక్రమంలో అర్బన్ ఎస్ఐ సంధ్యారాణి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పొలం ఉన్న ప్రతి రైతుకూ గుర్తింపు నంబర్

- ఉన్నవారికే ప్రభుత్వ సాయం, రాయితీలు - ఈ నెలాఖరు వరకు గడువు
- రైతుసేవా కేంద్రాల ద్వారా నమోదు : జిల్లా వ్యవసాయాధికారి

చిలకలూరిపేట మండలంలో ప్రక్రియను పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మురళి

ప్రజాశక్తి-చిలకలూరిపేట

ప్రతి రైతుకూ 11 అంకెలతో కూడిన యూనిక్ నంబర్‌ను కేటాయించి రైతులకు సంబంధించిన సంక్షేమ పథకాలు నేరుగా అందించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టాయని పల్నాడు జిల్లా వ్యవసాయ శాఖాధికారి ఐ.మురళి తెలిపారు. చిలకలూరిపేట పరిధిలోని రైతు సేవా కేంద్రాన్ని గురువారం సందర్శించిన ఆయన (యూనిక్ ఐడెంటిఫికేషన్ నంబర్) రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మురళి మాట్లాడుతూ వ్యవసాయ రంగాన్ని పూర్తిగా డిజిటలైజేషన్ చేయాలన్న సంకల్పంతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. యూనిక్ నంబర్ వల్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే పీఎం కిసాన్, వ్యవసాయ పరికరాలు, సబ్సిడీ పథకాల నగదు నేరుగా రైతు ఖాతాకు జమ అవుతుందన్నారు. రైతులకు డిజిటల్ గుర్తింపు సంఖ్య (విశిష్ట గుర్తింపు సంఖ్య) ఇచ్చే ప్రక్రియను కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రారంభించిందనిచ రైతుసేవా కేంద్రాల్లో గ్రామ వ్యవసాయ సహాయకుల ద్వారా ఫార్మర్స్ రిజిస్ట్రీ పోర్టల్‌లో రైతులు నమోదు చేసేకోవాలని చెప్పారు. రైతు సవా కేంద్రాలకు అందుబాటులో ఉండే రైతుల వద్దకు విలేజ్ అగ్రికల్చర్, హార్టీకల్చర్, సెరీకల్చర్ అసిస్టెంట్లు వెళ్లి యాప్ ద్వారా వివరాలు నమోదు చేస్తారన్నారు. ఈ విశిష్ట గుర్తింపు సంఖ్య లేకపోతే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే పథకాలు రైతులకు అందవని, ప్రధానంగా పంటల బీమా, పీఎం కిసాన్ యోజన, పంట నష్ట పరిహారం, అన్నదాత సుఖీభవ, వ్యవసాయ యంత్ర పరికరాలపై రాయితీలు కూడా అందవని, వ్యవసాయ శాఖ శాస్త్రవేత్తల సలహాలకు కూడా రైతులు దూరమవుతాయని చెప్పారు.

నమోదు ఇలా..

రైతుసేవా కేంద్రం వద్దకు వెళ్లి రైతు పేరు, గ్రామం, ఆధార్ నంబర్, పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ లింక్ అయిన ఫోన్ నంబర్ వివరాలు అందించాలి. నమోదు ప్రక్రియ పూర్తయ్యాక వారికి విశిష్ట గుర్తింపు సంఖ్య కేటాయిస్తారు. రైతుసేవా కేంద్రాలకు వెళ్లలేకపోతే, సంబంధిత అధికారులకు ఫోన్ చేసి వివరాలు అందించి, ఓటీపీ చెప్పడం ద్వారా రైతుల వివరాలు నమోదు పూర్తి చేసుకోవచ్చు.

ఇలా భద్రపరుచుకోవాలి

యాప్ ద్వారా నమోదు చేసుకున్న తరువాత అందించే గుర్తింపు సంఖ్య రైతు ఫోన్‌కు సందేశం రూపంలో వస్తుంది. ఆ నంబర్‌ను భద్రపరుచుకోవాలి. పాసు పుస్తకాలపై రాసి ఉంచుకోవాలి. గుర్తింపు సంఖ్య మరచిపోతే రైతుసేవా కేంద్రానికి వెళ్లి ఆధార్, ఫోన్‌నంబర్ వివరాలు అందించి తెలుసుకోవచ్చు.

ఈ నెలాఖరు వరకు గడువు

రైతులందరూ ఈ నెల చివరిలోగా ఫార్మర్ రిజిస్ట్రీ పోర్టల్‌లో పేరు నమోదు చేయించుకోవాలి. లేకుంటే ప్రభుత్వం అందించే పథకాలు, ప్రయోజనాలు పొందే అవకాశం కోల్పోతారు. సమీప రైతు సేవా కేంద్రాలకు వెళ్లి రైతులు తమ పేర్లు త్వరితగతిన నమోదు చేసుకుని ప్రభుత్వ సంక్షేమ పథకాలు, రాయితీలు, సలహాలు సూచనలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వ్యవసాయాధికారి మురళి కోరారు.

ప్రజాశక్తి - రాజుపాలెం

వ్యవసాయ భూమి ఉన్న ప్రతిరైతూ గుర్తింపు సంఖ్యను నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి పి.వెంకట నరసయ్య సూచించారు. మండలంలోని నెమలిపురి రైతుసేవా కేంద్రంలో గురువారం రైతు గుర్తింపు సంఖ్య నమోదు చేపట్టారు. నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటనరసయ్య మాట్లాడుతూ భారత ప్రభుత్వం సమన్వయంతో రాష్ట్ర వ్యవసాయ శాఖ ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు (యూనిక్ ఐడి) ముఖ్య ఉద్దేశం.. భూమి కలిగిన ప్రతి రైతుకూ ఒక ప్రత్యేకమైన 11 అంకెల గల ఐడీని రూపొందించడం, దాని ద్వారా వ్యవసాయ సేవలు అందించడమని చెప్పారు. పిఎం కిసాన్ చెల్లింపులు, అన్నదాత సుఖీభవ పథకం కింద పెట్టుబడి సాయం, రాయితీపై వ్యవసాయ యంత్రం పరికరాలు, పంటల బీమా, పంట రుణాలపై వడ్డీ రాయితీ, సూక్ష్మ సేద్యంపై రాయితీ మొదలైన సేవలు పొందటం కోసం ప్రతిరైతు తప్పకుండా ఈ ఐడిని పొందాలని సూచించారు. ప్రతి రైతు ఆధార్ కార్డు, పొలం పాసుబుక్, ఆధార్‌కు లింక్ అయిన ఫోన్ నంబర్‌తో రైతుసేవా కేంద్రంలోనే సిబ్బందిని సంప్రదిస్తే గుర్తింపు నంబర్‌ను నమోదు చేస్తారని వివరించారు. కార్యక్రమంలో విఎఎ ముస్తాక్, భవాని పాల్గొన్నారు.

ప్రజాశక్తి - దాచేపల్లి

పొలం ఉన్న రైతులంతా వారివారి గ్రామాల్లోని రైతుసేవా కేంద్రాల్లో సంప్రదించి గుర్తింపు సంఖ్య కోసం నోమోదు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి డి.పాపకుమారి సూచించారు. రైతు పేరుతో ఉన్న పొలం పాస్‌బుక్, ఆధార్ కార్డు, పొలం 1బి జిరాన్స్ కాపీలు, ఆధార్ కార్డుకు అనుసంధానమైన ఫోన్ నంబర్‌ను తీసుకుని వెళ్లాలని చెప్పారు.

ఆ నిధులతో ప్రహరీ.. పాఠశాలకు పరీక్ష కేంద్రం

ప్రజాశక్తి - నాదెండ్ల

ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గం ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న పిడిఎఫ్ అభ్యర్థి కెఎస్ లక్ష్మణరావుకు మద్దతుగా మండలంలోని గణపవరంలో గురువారం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ప్రచారం చేపట్టారు. రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య, కౌలురైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వై.రాధాకృష్ణ మాట్లాడుతూ పంటలకు మద్దతు ధరలు, పంట కొనుగోళ్లు, కౌలురైతులకు గుర్తింపుకార్డులు, పంట రుణాల కోసం లక్ష్మణరావు శాసన మండలితోపాటు జిల్లా స్థాయిలో సమావేశాల్లోనూ ప్రస్తావించి సమస్యల పరిష్కారానికి కృషి చేశారని చెప్పారు. వ్యవసాయానికి సంబంధించిన పలు సమస్యలపై జరిగే ఉద్యమాల్లో ప్రత్యక్షంగానూ పాల్గొని మద్దతు తెలిపారని గుర్తు చేశారు. ఆయనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించడం ద్వారా వ్యవసాయ సంబంధిత అంశాలను శాసన మండలిలో వినిపించడానికి వీలవుతుందని చెప్పారు. కార్యక్రమంలో రైతుసంఘం సీనియర్ నాయకులు గద్దె చలమయ్య, వెంకటేశ్వర్లు, సుందర్‌రావు, మున్సిపల్ వైస్ చైర్మన్ బి.వెంకట్రావు పాల్గొన్నారు.

యడ్లపాడు మండలం లింగారావు పాలెంలో ప్రచారం

ప్రజాశక్తి - యడ్లపాడు

మండలంలోని లింగారావుపాలెంలో ప్రజా సంఘాల నాయకులు ప్రచారం చేపట్టారు. గ్రాడ్యుయేట్ ఓటర్ల ఇళ్లకు వెళ్లి.. లక్ష్మణరావుకు ఓటేయాలని కోరుతూ కరపత్రాలను పంపిణీ చేశారు. నాయకులు హరిబాబు, సుబ్బారావు, మధుసూదనరావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - వినుకొండ

మండల కేంద్రమైన శావల్యాపురంలోని జెడ్‌పి పాఠశాల ప్రహరీ నిర్మాణం కోసం కెఎస్ లక్ష్మణరావు తన ఎమ్మెల్సీ నిధులు కేటాయించడం వల్ల ఆ పాఠశాలకు పదో తరగతి పరీక్ష కేంద్రం వచ్చిందని, మండలంలోని పదో తరగతి విద్యార్థులు సుదూర ప్రాంతాలకు వెళ్లి పరీక్ష రాసే బాధలు తప్పాయని ప్రజా సంఘాలు నాయకులు చెప్పారు. ప్రభుత్వ విద్య పరిరక్షణకు, విద్యాభివృద్ధికి, ఇతర సమస్యల పరిష్కారానికి నిజాయితీగా కృషిచేసే లక్ష్మణరావును ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిపించాలని కోరారు. ఈ మేరకు గురువారం ప్రచారం చేపట్టారు. విద్యాసంస్థలు, గ్రాడ్యుయేట్ ఓటర్ల వద్దకెళ్లి ఓట్లు అభ్యర్థించారు. ఈనెల 27న జరిగే ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గం ఎమ్మెల్సీ ఎన్నికల్లో పిడిఎఫ్ అభ్యర్థి అయిన లక్ష్మణరావుకు మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరారు. సమాజంలో వివిధ వర్గాలకు ప్రాతినిధ్యం కల్పించేందుకు ఏర్పాటు చేసిన శాసనమండలిని రాజకీయ పునరావాస వేదికగా పాలక పార్టీలు మారుస్తున్నాయని, దీన్ని అడ్డుకోవడానికి గ్రాడ్యుయేట్లు కృషి చేయాలని అన్నారు. శాసనమండలిలో ఉద్యోగ, ఉపాధ్యాయ, నిరుద్యోగ, యువత వంటి వర్గాల సమస్యల గురించి ప్రశ్నించే వారికి మద్దతు తెలపాలన్నారు. కార్యక్రమంలో కె.శ్రీనివాస్ సింగ్, బి.వెంకటరాయుడు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ముప్పాళ్ల

ఎమ్మెల్సీ ఎన్నికల్లో కెఎస్ లక్ష్మణ్‌రావును గెలిపించాలని కోరుతూ ప్రజాసంఘాల నాయకులు ప్రచారం చేశారు. మండల కేంద్రమైన ముప్పాళ్లలో ఓటర్లను కలిసి లక్ష్మణరావుకు మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరారు. జి.నరసింహారావు, కె.నాగేశ్వరరావు, టి.అమరలింగేశ్వరరావు, జి.బాలకృష్ణ పాల్గొన్నారు.

ఎన్నికల నియమావళి అమలుకు సహకరించాలి

అభ్యర్థులతో సమావేశం నిర్వహించిన ఆర్ఓ నాగలక్ష్మి

ప్రజాశక్తి-గుంటూరు

ఉమ్మడి కృష్ణా-గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గం శాసన మండలి ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు ఎన్నికల సంఘం నిర్దేశించిన ఎన్నికల ప్రవర్తన నియమావళి ప్రకారం ప్రచార కార్యక్రమాలు, ఇతర పోలింగ్ ప్రక్రియలు నిర్వహించుకోవాలని రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ సూచించారు. గురువారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీలో ఉన్న అభ్యర్థులు, వారి ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ఓ మాట్లాడుతూ నామినేషన్ల ఉపసంహరణ తర్వాత 25 మంది పోటీలో ఉన్నారని తెలిపారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం అభ్యర్థుల పేర్లు తెలుగు అక్షరమాల ప్రకారం బ్యాలెట్ పేపర్లో సీరియల్ నెంబరు కేటాయించి అమోదం కోసం ఎన్నికల సంఘానికి పంపించటం జరిగిందన్నారు. ఓటర్లకు బూత్ లెవల్ అధికారులతో పోలింగ్ బూత్ వివరాలు తెలియచేస్తు స్లిప్‌లు పంపిణీ చేయటం జరుగుతుందన్నారు. అభ్యర్థులు కూడా ఓటర్లను మార్గదర్శకం చేస్తూ స్లిప్‌లు పంపిణీ చేసుకోవచ్చని, వైట్ పేపర్‌పై పార్టీ గుర్తులు, రంగులు, లేకుండా కేవలం ఓటరు పేరు, పోలింగ్ బూత్, సీరియల్ నెంబరుతో మాత్రమే ఓటరు స్లిప్‌లు పంపిణీ చేయాలన్నారు. ప్రచార కార్యక్రమాలకు కరపత్రాలు, వీడియో సందేశాల్లో ఉన్న కంటెంట్ కు ముందుగా ఎంసీఎంసీ నుంచి అనుమతి తీసుకోవాలన్నారు. సోషల్ మీడియాల్లో, ఇతర ప్రచార కార్యక్రమాలకు, ర్యాలీలు, సభలకు అనుమతులు సంబంధిత జిల్లాలోని అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి నుంచి తీసుకోవాలన్నారు. రాష్ట్ర స్థాయిలో ప్రచార కార్యక్రమాలకు రాష్ట్ర ఎన్నికల సంఘం కార్యాలయం నుంచి తీసుకోవాలన్నారు. అభ్యర్థులు డమ్మీ బ్యాలెట్ పేపర్‌లో వారి సీరియల్ నెంబరు మాత్రమే ప్రింట్ చేసుకొని ప్రచారం చేసుకోవాలని, ఇతర అభ్యర్థుల పేర్లు ప్రచురించకూడదని స్పష్టం చేశారు. ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ ఓటు ఫెసిలిటేషన్ సెంటర్లలో కాకుండా పాత విధానంలో ఉద్యోగులు 12 ఫారం ద్వారా దరఖాస్తులు రిటర్నింగ్ అధికారికి పోస్ట్‌లో అందిస్తే వారికి బ్యాలెట్ పేపర్ పోస్ట్ ద్వారా అందించటం జరుగుతుందన్నారు. ఓటు వేసిన బ్యాలెట్ పేపర్లు మార్చి 3వ తేది నాటికి రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి చేరే విధంగా పోస్ట్ చేయాల్సి ఉంటుందన్నారు. రిటర్నింగ్ అధికారికి ప్రతి రోజు అందే పోస్టల్ బ్యాలెట్ ఓట్ల వివరాలను అభ్యర్థులకు తెలియచేస్తామన్నారు. పోలింగ్ తేదికి 48 గంటలు ముందు అంటే ఫిబ్రవరి 25 సాయంత్రం 04.00 గంటలకు ప్రచార కార్యక్రమాలను నిలిపివేయాలన్నారు. ఉమ్మడి కష్ణా- గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గం పరిధిలో 483 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, ప్రతి పోలింగ్ కేంద్రానికి అభ్యర్థులు పోలింగ్ ఏజెంట్‌ను నియమించుకోవచ్చన్నారు. పోలింగ్ 27వ తేది ఉదయం 8.00 గంటలకు ప్రారంభం అవుతుందని, పోలింగ్ ఏజెంట్లు పోలింగ్‌కు గంట ముందు ఉదయం 7.00 గంటలకు రావల్సి ఉంటుందన్నారు. పోలింగ్ రోజు పోలింగ్ కేంద్రానికి 200 మీటర్లు దాటిన తరువాత అభ్యర్థులు ఓటర్లను మార్గదర్శకం చేయటానికి కేంద్రం ఏర్పాటు చేసుకోవచ్చని, ఓటర్లను ప్రలోభ పెట్టేలా వాహనాల్లో తరలించటం, ప్రచారం చేయరాదన్నారు. పోలింగ్ రోజు, కౌంటింగ్ రోజు మద్యం అమ్మకాలు నిలిపివేస్తు డ్రైడేగా ప్రకటించటం జరుగుతుందన్నారు. సమావేశంలో డిఆర్ఓ, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి ఖాజావలి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లక్ష్మీ కుమారి అభ్యర్థులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్

ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగులకు సామాజిక పింఛనివ్వాలి

ప్రజాశక్తి-గుంటూరు

ఆర్టీసి రిటైర్డ్ ఉద్యోగులకు సామాజిక పెన్షన్ మంజూరు చేయాలని ఎపిఎస్ ఆర్టీసీ రిటైర్డ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ నాయకులు కలెక్టర్‌ను కోరారు. ఈ మేరకు గురువారం అసోసియేషన్ నాయకులు జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఆర్టీసి రిటైర్డ్ ఉద్యోగులకు సరైన పెన్షన్ పథకం అమలులో లేదన్నారు. ఇపిఎస్-95 పథకం ద్వారా నెలకు వెయ్యి రూపాయలు, కొందరికి గరిష్టంగా రూ.2500 మాత్రమే వస్తుందన్నారు. వృద్ధాప్యం, అనారోగ్యం, ఇంటి అద్దెలు, ఇతర కుటుంబ అవసరాలకు ఈ చిన్న మొత్తం ఏమాత్రం సరిపోవట్లేదన్నారు. కావున ప్రభుత్వం ద్వారా సామాజిక పించన్లు, తెల్లరేషన్ కార్డులు, వైద్య సదుపాయం, హెల్త్ కార్డులు తదితర సౌకర్యాలను ఆర్టీసి రిటైర్డ్ ఉద్యోగులకు కల్పించాలని కోరారు. ఆర్టీసి ప్రభుత్వంలో విలీనం అయిన నాటి నుండి నేటి వరకూ రిటైర్డ్ అయిన ఉద్యోగులకు గ్రాట్యుటీ, లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్ సొమ్ము చెల్లించలేదన్నారు. ప్రభుత్వం నుండి నిధులు రాగానే ఇస్తామని యాజమాన్యం చెబుతుందన్నారు. కావున రిటైర్డ్ ఉద్యోగులకు రావాల్సిన సొమ్మును ప్రభుత్వం విడుదల చేయాలని కోరారు. ఆర్టీసి ఉద్యోగితోపాటు, అతని భార్య చనిపోయినప్పుడు కూడా మట్టి ఖర్చుల కోసం రూ.25వేలు ఇవ్వాలని కోరారు. రిటైర్డ్ ఉద్యోగులు అనేక మంది సరైన వైద్యం అందక అవస్తలు పడుతున్నారని, కావున ఇఎస్ఐ ద్వారా వైద్యసదుపాయం కల్పించాలని కోరారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో అసోసియేషన్ నాయకులు కె.గంగాధర్‌రావు, జె.నాంచారయ్య, సిహెచ్.వెంకటేశ్వర్లు, రామచంద్రరావు తదితరులు ఉన్నారు.

కలెక్టర్‌కు సంఘం నాయకుల వినతి

కెఎస్ లక్ష్మణరావు గెలుపు కోసం ప్రజాసంఘాల విస్తృత ప్రచారం


కుంచనపల్లిలో

తాడేపల్లిలో

కాజలో

ప్రజాశక్తి తాడేపల్లి రూరల్

నిరంతరం అన్ని వర్గాల ప్రజా సమస్యల పైన పనిచేసే పిడిఎఫ్ ఎమ్మెల్సీ కె ఎస్ లక్ష్మణరావు గెలిపించుకోవాలని, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షులు జొన్న శివశంకరరావు అన్నారు. గురువారం ఎం టి ఎం సీ పరిధిలోని కుంచనపల్లిలో పిడిఎఫ్ ఎమ్మెల్సీ కె ఎస్ లక్ష్మణరావు విజయాన్ని కాంక్షిస్తూ ప్రజా సంఘాల నాయకులు కరపత్రాలు పంపిణి చేస్తూ, విస్తత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా శివ శంకర రావు మాట్లాడుతూ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు, సామాన్య మధ్యతరగతి ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పైన నిరంతరం శాసనమండలిలో ప్రజా గొంతుకై పోరాడుతున్న లక్ష్మణరావు ని గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు. నిస్వార్ధంగా ప్రజాసేవ చేస్తూ, అందరికీ అందుబాటులో ఉండే లక్ష్మణరావుని గెలిపించుకునేందుకు మొదటి ప్రాధాన్యత ఓటు లక్ష్మణ రావుకే వేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు తాడేపల్లి మండల నాయకులు దొంతి రెడ్డి వెంకటరెడ్డి, రైతు సంఘం నాయకులు అమ్మిశెట్టి రంగారావు, నల్లపు కిషోర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

పిడిఎఫ్ అభ్యర్థి కె.ఎస్. లక్ష్మణరావు ను అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఈమని అప్పారావు సిఐటియు నాయకులు డి.నరసింహారావు వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పాలేటి అప్పారావు కోరారు. మండలంలోని కాజా గ్రామంలో పుల్లయ్య నగర్ లో పిడిఎఫ్ అభ్యర్థి కె ఎస్ లక్ష్మణరావు గారిని గెలిపించాలని కోరుతూ విస్తృతంగా ఇంటింటికి ప్రచార నిర్వహించడం జరిగింది. మండలంలోని ఎర్రబాలెంలో ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలలలో కె ఎస్ గెలుపు కోరుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజాసంఘాల నాయకులు ఎం రవి మాట్లాడుతూ యం.ఎల్.సి ఎన్నికల లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి లక్ష్మణరావు ని గెలిపించాలని కోరారు. ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం నికరంగా నిలబడే వ్యక్తి లక్ష్మణరావు అన్నారు కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు ఎ .వీరవెంకయ్య, ఎల్.రాధిక, అరుణ్, అంతోని, రామరాజు తదితరులు పాల్గొన్నారు. లక్ష్మణ రావుకు ప్రథమప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు యు. రాజశేఖర్ ఉపాధ్యాయ లోకాన్ని కోరారు.

ప్రజాశక్తి - మంగళగిరి : కె ఎస్ లక్ష్మణరావు విజయాన్ని కాంక్షిస్తూ గురువారం పాత మంగళగిరిలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. సచివాలయాలు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో ఉన్న పట్టభద్రులను, ఉపాధ్యాయులను, ఉద్యోగులను కలిసి లక్ష్మణ్ రావు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు మున్నంగి చలపతిరావు, వై కమలాకర్, ఎస్ కోటేశ్వరరావు, గోలి దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తాడేపల్లి : పిడిఎఫ్ తరఫున ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కే ఎస్ లక్ష్మణరావు గెలుపు కోరుతూ గురువారం తాడేపల్లిలో ఎన్నింటికి తిరిగి ఓటర్లను కలుసుకొని పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించారు. పాత వడ్డెర కాలనీ, కొత్త వడ్డెర కాలనీ, దొంతి రెడ్డి వారి వీధి, బొమ్మల మండపం, గణేష్ కళామందిరం, మహాలక్ష్మి చెట్టు, ప్రకాష్ నగర్, కష్ణ నగర్ తదితర ప్రాంతాల్లో ప్రచారం సాగింది. ఈ కార్యక్రమంలో బూరుగ వెంకటేశ్వర్లు, దొంతి రెడ్డి శ్రీనివాస్ కుమారి, గాదే సుబ్బారెడ్డి, వేముల దుర్గారావు, కోట బాబురావు, బి దశరథ రామిరెడ్డి పాల్గొన్నారు.

ఎర్రబాలెంలో

అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలి

- నగర కమిషనర్ పులి శ్రీనివాసులు

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు నగర పరిధిలో అభివద్ధి పనులను స్థానిక ప్రజల అవసరాల రీత్యా ప్రాధాన్యత క్రమంలో చేపట్టాలని, చేపట్టిన పనులు నిర్దేశిత గడువులోగా పూర్తి చేసేలా ఇంజినీరింగ్ అధికారులు పర్యవేక్షణ చేయాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఇంజినీరింగ్ అధికారులకు స్పష్టం చేశారు. గురువారం కమిషనర్ ఆదర్శనగర్, ఏటి అగ్రహారం, పెద్దపలక లూరు, స్వర్ణాంధ్ర నగర్, తారకరామ నగర్ ప్రాంతాల్లో పర్యటించి, అభివృద్ధి, పారిశుధ్య పనులను పరిశీలించి, సంబందిత అధికారులకు తగు ఆదేశాలు జారీచేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అభివృద్ధి పనులు ప్రాధాన్యతా క్రమంలో చేపట్టాలని, చేపట్టిన పనులు సకాలంలో పూర్తి చేయాలన్నారు. జాప్యం జరిగితే ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతారన్నారు. పర్యటనలో డిఈఈలు మధు సూదన్, రమేష్ బాబు, ఆర్ఓ రవికిరణ్‌రెడ్డి పాల్గొన్నారు.

అధికార పార్టీ సేవలో అధికారులు

ప్రజాశక్తి-తాడేపల్లి



వడ్డించేవాడు మన వాడైతే చివరి బంతిలో కూర్చున్న అన్ని సమకూ రుతాయి అన్నట్లుంది అధికారుల తీరు. ఈనెల 27వ తేదీ కృష్ణా, గుంటూరు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు పోలింగ్ జరగనుంది. అధికార పార్టీ సేవలో అధికారులు లీనమైనట్లు కనిపిస్తుంది. ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి పట్టభద్రుల ఓటర్ లిస్టు, సంబంధిత వ్యక్తి పేరు, ఫోన్ నెంబర్లతో కూడిన ఓటర్ జాబితాను అధికార పార్టీ నాయకులకు అందింది. నాయకులు, కార్యకర్తలు చేతిలో లిస్టు హల్ చల్ చేస్తుంది. దీంతో తమ తమ అధికార కార్యాలయాల్లో కూర్చొని సంబంధిత గ్రాడ్యుయేట్స్ ఓటర్లకు ఫోన్లు చేసి తమ అభ్యర్థికి ఓట్లు వేయమని అభ్యర్థిస్తున్నారు. గ్రాడ్యుయేట్స్ ఓటర్ లిస్ట్ మిగతా అభ్యర్థులకు అందటం లేదు. కొంతమంది ఓటర్ల దగ్గర నుండి బ్యాంక్ అకౌంట్ నెంబర్లు కూడా తీసుకుంటున్నట్లు సమాచారం. సమాజాన్ని దిశ నిర్దేశం చేయనున్న విజ్ఞానవంతులైన పట్టభద్రుల ఎన్నికలు కూడా ప్రజాస్వామ్య రహితంగా జరుగుతుంటే సంబంధిత ఎన్నికల అధికారులు మిన్నకుండటం పట్ల సర్వత్ర విమర్శలు వస్తున్నాయి. ఎన్నికల నిబంధనలు పేరుతో జెండా దిమ్మెలకు గుడ్డలు కట్టి, తోరణాలు తొలగించిన అధికారులు, ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులందరికీ వారి ఫోన్ నెంబర్లతో కూడిన లిస్టు అందజేయాలని ప్రజాస్వామ్య పరిరక్షణ ప్రియులు కోరుకుం టున్నారు. ఈ విషయంపై ఎంటిఎంసి కమిషనర్ కమిషనర్ ఆలిం భాష, తాడేపల్లి తాసిల్దార్ సీతారామయ్య లను ప్రజాశక్తి వివరణ కోరడానికి ప్రయత్నించగా వారు స్పందించలేదు.

రోడ్డు ప్రమాదంలో విద్యార్థికి గాయాలు

ప్రజాశక్తి - చేబ్రోలు

రోడ్డు ప్రమాదంలో విద్యార్థికి గాయాలు అయిన సంఘటన మండలంలోని నారా కోడూరులో చోటు చేసుకుంది.ఎస్ఐ డి వెంకట కృష్ణ, బాధిత విద్యార్థి తెలిపిన వివరాల ప్రకారం నారా కోడూరు ఎంపిపి పాఠశాలలో 3వ తరగతి చదువుతున్న పి మహేష్ గురువారం తన గార్డియన్‌తో సిఎంఎస్ హాస్టల్‌నుండి స్కూలుకు వెళుతున్నాడు. ఈ క్రమంలో స్పీడ్‌గా వచ్చిన ద్విచక్రవాహనం ఢీకొంది. వాహనదారుడు ఆగకుండా వెళ్లిపోయాడు. ఈ ప్రమాదంలో విద్యార్థి మహేష్‌కు కాలు ఫ్రాక్చర్ అయ్యింది. విద్యార్థిని ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం 106లో వైద్యశాలకు తరలించారు. ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతు జడ్‌పిహెచ్ మరియు ఎంపిపి పాఠశాలలో దాదాపు వెయ్యి మంది విద్యార్థులు చదువుతున్నార్నారు. ఉదయం విద్యార్థులు రద్దీగా ఉండే జిబిసి ప్రధాన రహదారి దాటాల్సి ఉంటుం దన్నారు. ఈ సమయంలో ఉదయం 8.30గంటల నుండి 9గంటల వరకు ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టాలని, వాహనదారుల అతివేగం నివారణకు స్పీడ్‌బ్రేకర్లు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

రైతుల సమక్షంలోనే రీసర్వే : ఆర్డీవో

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా
రొంపిచర్ల మండలం గోగులపాడులో నరసరావుపేట ఆర్డీఓ కె.మధులత గురువారం పర్యటించారు. గ్రామంలో జరుగుతున్న భూముల రీసర్వేను పరిశీలించారు. సర్వే జరుగుతున్న తీరుపై రైతులతో మాట్లాడి వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. రైతులు ఇబ్బందులు పడకుండా వారి పొలాలను సర్వే చేయాలని రెవెన్యూ అధికారులను, సిబ్బందిని ఆదేశించారు. రైతులకు ముందస్తు సమాచారం తప్పకుండా ఇవ్వాలని, రైతు సమక్షంలోనే రీసర్వే చేయాలని ఆదేశించారు. అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో తహశీల్దార్ బి.నిర్మల,

విఆర్‌ఓలు నాయక్, అబ్బిరెడ్డి, రెవెన్యూ, సర్వే సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి బ్యాడ్మింటన్ పోటీలకు విద్యార్థి ఎంపిక

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా
గత నెల 27 నుంచి 30వ తేదీ వరకు విశాఖపట్నంలోని గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాలలో (ఐ.పి.ఎస్.జి.ఎం స్పోర్ట్స్, గేమ్స్) ఆధ్వర్యంలో జరిగిన బ్యాడ్మింటన్ పోటీలలో తిరుమల ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (టి.ఐ.టి.ఎస్) కళాశాల విద్యార్థి ప్రతిభ చాటి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యాడని కళాశాల డైరెక్టర్ డాక్టర్ వైవి నారాయణ గురువారం ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు పాల్గొన్న పోటీలు ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయన్నారు. పోటీలలో తమ కళాశాలలో 3వ ఏడాది చదువుతున్న బోరుగడ్డ జాయ్ కుమార్ సింగిల్స్ లో ద్వితీయ స్థానం సాధించి కర్ణాటక రాష్ట్రం బెంగళూరులో జరిగే జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యాడన్నారు. తమ కళాశాలలో విద్యార్థులకు విద్యతోపాటు పాటు క్రీడలకు ఇస్తున్న ప్రోత్సాహం వల్ల ప్రతిభ చాటుతున్నారన్నారు. జాతీయ స్థాయి బ్యాడ్మింటన్ పోటీకి ఎంపికైన జాయ్ కుమార్ ను కళాశాల డైరెక్టర్ డాక్టర్ వైవి నారాయణ, ప్రిన్సిపల్ ప్రసాదరావు, ఫిజికల్ డైరెక్టర్ బి.ఆంజనేయులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు. జాతీయ స్థాయిలో మెరవనున్న జాయ్ కుమార్ ను కళాశాల ఛైర్మన్ మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు, వైస్ ఛైర్మన్ బి నాగేశ్వరరావు, సెక్రటరీ సత్యనారాయణ, జాయింట్ సెక్రెటరీ వెంకట్రావు, ట్రెజరీ

బ్రహ్మానందం, తదితరులు ప్రత్యేకంగా అభినందించారు.

ఎమ్మెల్యే ఆధ్వర్యంలో కోటప్పకొండలో పారిశుధ్య పనులు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా
పల్నాడు జిల్లాలోని ప్రముఖ పర్యాటక ఆధ్యాత్మిక కేంద్రంగా వెలుగొందుతున్న కోటప్పకొండ లో ఆహ్లాదకరమైన వాతావరణంలో ప్రత్యేకంగా పారిశుధ్య పనులు చేపట్టినట్లు ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అన్నారు. గురువారం కోటప్పకొండ పై పారిశుధ్య పనులలో భాగంగా చీపురు పట్టి పరిసరాలు శుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ నెల 26న కోటప్పకొండలో త్రికోటేశ్వరస్వామి తిరునాళ్ళ సందర్భంగా వరుసగా 4 వ రోజు స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ నిర్వహించామన్నారు. నాయకులు, కార్యకర్తలతో కలిసి కొండ వద్ద బోటింగ్ పార్క్ లో పిచ్చి మొక్కలను, చెత్తను తొలగించారు. పరిసర ప్రాంతాలు పరిశీలించి, అన్ని ప్రాంతాలు శుభ్రంగా ఉంచాలని కోరారు. కోటప్పకొండ తిరునాళ్ల సందర్భంగా చేపట్టిన పనులు వేగవంతం చేయాలని ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఎమ్మెల్యే వెంట టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యాసామర్థ్యాల పెంపునకు చర్యలు

ప్రజాశక్తి-ఈపూరు
స్థానిక ఐసిడిఎస్ కార్యాలయంలో పోషణ్ బీ - పఢాయ్ బీ కార్యక్రమంపై అంగన్‌వాడీ కార్యకర్తలకు మూడు రోజులపాటు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఐసిడిఎస్ సూపర్‌వైజర్ కె.చిన్నమ్మాయి గురువారం తెలిపారు. శిక్షణలో భాగంగా మూడు నుంచి 6 సంవత్సరాలలోపు పిల్లలకు నిర్వహించే ప్రీ స్కూల్‌లో విద్యా సామర్థ్యాల పెంపునకు చేపట్టవలసిన చర్యలు.. మూడు సంవత్సరాల్లోపు మానసిక వికలాంగుల పిల్లలలో ప్రేరణ కలిగించేలా చేయవలసిన పనులను వివరించారు. అంగన్వాడి కేంద్రాలను ఎంపిక చేసి మౌలిక వసతుల ఏర్పాటు, న్యూట్రి గార్డెన్ ఏర్పాటు చేసి ఆకుకూరలు, కూరగాయలు పండించి అంగన్వాడి కేంద్రంలో పిల్లలకు పోషకాహారాన్ని అందించడం జరుగుతుందన్నారు. శిక్షణలో అంగన్వాడి సూపర్వైజర్ కె.రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఎంఎంఎస్‌కు ఇద్దరు విద్యార్థుల ఎంపిక

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా
మండల కేంద్రం రొంపిచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు ఎన్ఎంఎంఎస్‌కు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు బీఎం సుభానీ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గత ఏడాది డిసెంబర్ నెలలో జరిగిన ఎన్ఎంఎంఎస్ పరీక్షల్లో తమ పాఠశాలలో 8వ తరగతి చదువుచున్న 10 మంది విద్యార్థులు రాయగా పమ్మి వెంకట నాగచంద్రిక, ఒంటిపులి గీత ఎంపికయ్యారన్నారు. ఎన్ ఎంఎం ఎస్ కు ఎంపికైన విద్యార్థులకు 8వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు 5 ఏళ్ల పాటు ఉపకార వేతనం వస్తుందన్నారు. ఎన్ ఎంఎంఎస్‌కు ఎంపికైన విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు బియం సుభానీ, పేరెంట్స్ కమిటీ ఛైర్మన్ యిట్టె ఏడుకొండలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

'కూటమి అభ్యర్థిని గెలిపించాలి'

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా
రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వ పాలనను వివరించి ఈ నెల 27 న జరగనున్న టిడిపి ప్రకటించిన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ విజయం కోసం ప్రతి కార్యకర్త పని చేయాలని ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్, నరసరావుపేట నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు మండవ మోహనకృష్ణ, ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబులు పిలుపునిచ్చారు. నరసరావుపేట పట్టణం గుంటూరు రోడ్డు లోని టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా నేతలకు ఎమ్మెల్సీ ఎన్నికల విధి విధానాలు వివరించారు. ఆలపాటి గెలుపునకు సమన్వయంతో పనిచేయాలన్నారు.

కొత్త రఘురామయ్య కళాశాలలో రేపు ప్రాంగణ ఎంపికలు

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా
పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేట పట్టణం పల్నాడు రోడ్ లోని పాలడుగు నాగయ్య చౌదరి- కొత్త రామయ్య డిగ్రీ కళాశాలలో శనివారం తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ కు చెందిన హెటిరో డ్రగ్స్ సంస్థ ప్రాంగణ ఎంపికలు నిర్వహించనున్నట్లు కళాశాల జాయింట్ సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ ప్రేమ్ చంద్ గురువారం ప్రకటనలో తెలిపారు. ప్రాంగణ ఎంపికలలో బి.ఎస్.సి, ఎం.ఎస్.సి కెమిస్ట్రీ మరియు ఐటిఐ ఫిట్టర్ చదివిన విద్యార్థులు అర్హులన్నారు. ఈ అవకాశాన్ని పల్నాడు జిల్లాలోని అన్ని కళాశాల విద్యార్థులకు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇంటర్వ్యూలకు హాజరయ్యే విద్యార్థులు తమ వ్యక్తిగత బయోడేటా ఆధార్ కార్డ్ విద్యార్హత పత్రాలతో హాజరుకావాలని కోరారు.

భావన (విక్టరీ) డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు శిక్షణ

ప్రజాశక్తి- పల్నాడు జిల్లా
నరసరావుపేట పట్టణంలోని భావన (విక్టరీ) డిగ్రీ కళాశాలలో మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో డిగ్రీ విద్యార్థులకు వృత్తి విద్యా కోర్సులకు సంబంధించి మ్యాజిక్ బస్సు ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ కరెస్పాండెంట్ ఒద్దుల సుబ్బారెడ్డి, డైరెక్టర్ మైనీడి శ్రీనివాసరావు, ప్రిన్సిపల్ పి వేణుగోపాలరావులు మాట్లాడుతూ తమ విద్యార్థులు ఉద్యోగ ఉపాధి అవకాశాలు సాధించేందుకు అదనపు శిక్షణ అవసరం లేకుండా శిక్షణ తరగతులు దోహదం చేస్తాయన్నారు. శిక్షణలో నేర్చుకున్న అంశాల ద్వారా నైపుణ్యాలను సాధించి త్వరితగతిన ఉద్యోగ, ఉపాధి అవకాశాలు అందిపుచ్చుకోవాలన్నారు. తమ కళాశాల విద్యార్థులకు 100 శాతం ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నామన్నారు. శిక్షణ అందించిన మ్యాజిక్ బస్సు ఇండియా ఫౌండేషన్ సిబ్బందిని కళాశాల యాజమాన్యం సత్కరించారు.

అంగన్‌వాడీలకు శిక్షణ

ప్రజాశక్తి-పెదకూరపాడు
అంగన్‌వాడీ కార్యకర్తలకు మూడు రోజులపాటు శిక్షణ కార్యక్రమాలు గురువారం ప్రారంభమయ్యాయి. స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఐసిడిఎస్ పథక అధికారిణి ఉమాదేవి పాల్గొని మాట్లాడుతూ పోషణ్ బి పడావోబీపై ప్రతి ఒక్కరూ పూర్తిస్థాయిలో అవగాహన పెంచుకోవాలన్నారు. ఆయా సెంటర్లలో అమలు పరచాలన్నారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ షేక్ మున్ని, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇంటి పన్నులు చెల్లించాలనీ...

ప్రజాశక్తి - దాచేపల్లి
నగర పంచాయతీ పరిధిలోని ఇంటి పన్నులు, వ్యాపార పన్నులు చెల్లించాలని కోరుతూ పంచాయతీ అధికారులు గురువారం వినూత్న రీతిలో ప్రచారం నిర్వహించారు. పంచాయతీలో విధులు నిర్వహించే కార్మికుడికి మైక్ ఇచ్చి పట్టణంలో వీధుల వెంట ప్రచారం చేయించారు.

విద్యుత్తు స్తంభాల్లేక అంధకారం

ప్రజాశక్తి-దాచేపల్లి
అద్దంకి నుంచి నార్కెట్‌పల్లి హైవే రోడ్డు మార్గంలో విద్యుత్ స్తంభాలు లేకపోవడంతో అంధకారం నెలకొందని స్థానిక 14వ వార్డు కౌన్సిలర్ షేక్ షరీఫ్ తెలిపారు. ఆర్అండ్‌బీ బంగ్లా సెంటర్ నుంచి దాచేపల్లి పాత బస్టాండ్ సెంటర్ వరకు హైవే మీద విద్యుత్ స్తంభాలు లేక చిమ్మచీకటిగా ఉన్న కారణంగా తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని.. సంబంధిత సిబ్బంది దృష్టికి పలుమార్లు తీసుకెళ్లినప్పటికీ పట్టించుకోవడం లేదని తెలిపారు. సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరారు.

క్షయ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహారం పంపిణీ

ప్రజాశక్తి - విజయపురిసౌత్, మాచర్ల
మాచర్ల టీబీ యూనిట్ ఆధ్వర్యంలో విజయపురి సౌత్ ఏపీఆర్జేసీ కళాశాలలో పీఎం టీబీ ఎంబీఏ కార్యక్రమంలో భాగంగా క్షయ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహార పంపిణీ కార్యక్రమం గురువారం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ ఎన్.సరోజిని క్షయ వ్యాధి గ్రస్తులకు పౌష్టికాహారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్షయ వ్యాధిగ్రస్తులు పౌష్టికాహారం తీసుకుంటూ క్రమం తప్పకుండా మందులు వాడటం వల్ల వ్యాధి నుంచి రక్షణ పొందవచ్చని తెలిపారు. టీబీ యూనిట్ సూపర్వైజర్ దేవరాయి సుధాకర్, అగాపే లవ్ చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ డాక్టర్ పల్లికొండ రవికుమార్, శ్రీలత, కుమారి భాయ్ సుశీల, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

షాదీఖానాలో రేషన్ బియ్యం పంపిణీ

ప్రజాశక్తి - దాచేపల్లి
పట్టణంలోని 2వ వార్డు షాదీఖానాలో డీలరు రేషన్ పంపిణీ చేస్తుండటంపై స్థానికులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. అందరికీ ఆమోదయోగ్యమైన మరో చోట పంపిణీ చేయాలని పలువురు కోరుతున్నారు.

రీసర్వేపై రైతులతో జెసి మాటామంతి

సర్వే మ్యాప్ పరిశీలిస్తున్న జెసి

ప్రజాశక్తి - చేబ్రోలు

రీసర్వే పైలెట్ ప్రాజెక్ట్ క్రింద జిల్లాలో జరుగుతున్న రీసర్వే గ్రామాలలో పనులను గురువారం జెసి భార్గవ్ తేజా ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. తొలత కాకుమాను మండలం పాండ్రపాడు, చేబ్రోలు మండలం మంచాల గ్రామాలలో జరుగుచున్న రీసర్వేను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడారు. రీసర్వేలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామ పటాన్ని, ఓఆర్ఐ షీట్లను పరిశీలించారు. తదుపరి పాండ్రపాడు మంచాల గ్రామ సచివాలయములకు సందర్శించి అక్కడ పీజిఆర్ఎస్, రెవిన్యూ సదస్సు నందు వచ్చిన అర్జీలను ఎలా పరిష్కరిస్తున్నారో అని పరిశీలించారు. పరిష్కార విధానము, అర్జీదారునకు సంతృప్తి చెందే విధంగా వుండవలెనని జాయింట్ కలెక్టరు వారు సంబంధిత అధికారులకు తెలియ జేసినారు. తదుపరి సంబంధిత గ్రామ సర్వేయర్లకు, గ్రామ రెవెన్యూ అధికారులకు రీసర్వే మీద తగు సూచనలు చేసినారు మరియు సర్వే ప్రక్రియ త్వరితగతిన అయ్యేటట్లుగా ప్రణాళిక బద్ధంగా పూర్తి చేయ వలసినదిగా ఆదేశించినారు. జాయింట్ కలెక్టర్ వెంట కాకుమాను మండల తహసిల్దార్, చేబ్రోలు మండల తహసిల్దారు, మండల సర్వేయర్లు, గ్రామ సర్వే యర్లు గ్రామ రెవెన్యూ అధికారులు ఉన్నారు.

ఇ-శ్రమ్ కార్డుతో కార్మికులకు మేలు

ప్రజాశక్తి - తుళ్లూరు

అసంఘటిత రంగ కార్మికులకు ఇ - శ్రమ్ కార్డుతో ఎన్నో ప్రయోజనాలున్నాయని కార్మికశాఖాధికారి సుకన్య చెప్పారు. గురువారం స్థానిక వెలుగు కార్యాలయం వద్ద అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సుకన్య మాట్లాడుతూ, 12 అంకెలు కలిగిన ఇ - శ్రమ్ కార్డు వల్ల ప్రతి కార్మికుడికి ఏడాది పాటు ప్రధానమంత్రి సురక్ష భీమా యోజన పథకం ద్వారా ప్రయోజనం పొందే అవకాశం ఉంటుందన్నారు. ఏదైనా ప్రమాదం సంభవించినప్పుడు మరణించినా, పూర్తి అంగవైకల్యం ఏర్పడినా రూ 2 లక్షలు, పాక్షికంగా అంగవైకల్యం చెందితే లక్ష ఉచిత భీమా అందజేయడం జరుగుతుందని అన్నారు. ఇ - శ్రమ్ పోర్టల్ లో చేరేందుకు ఆధార్ లింక్ చేసిన మొబైల్ నెంబర్ తో పాటు బ్యాంకు ఖాతా అవసరం అన్నారు. ఇ - శ్రమ్ కార్డు పొందిన ప్రతి ఒక్కరికి యూఏఎన్ అనే యూనివర్సల్ ఐడెంటిఫికేషన్ నెంబర్ ఇవ్వటం జరుగుతుందని, తద్వారా ప్రభుత్వానికి చేయూతనించేందుకు ఇది ఎంతో దోహదపడుతుందని సుకన్య వివరించారు. పోర్టల్‌లో రిజిస్ట్రేషన్ చేసేటప్పుడు కార్మికుల పేరు, వృత్తి, చిరునామా, విద్యార్హత, నైపుణ్యత తదితర సమాచారాన్ని పూర్తిగా అందజేయాలని కోరారు.16 నుండి 59 సంవత్సరాలు వయసు కలిగిన వారు అర్హులని చెప్పారు. కార్యక్రమంలో వెలుగు ఎపిఎంచిన వీరయ్య, వివోఏ లు, సిబ్బంది పాల్గొన్నారు.

వలసలను నివారించాలి

ఉపాధి హామీ ప్రాజెక్టు డైరెక్టర్ వడ్డె శంకర్

మాట్లాడుతున్న డైరెక్టర్ వడ్డె శంకర్

ప్రజాశక్తి - పెదనందిపాడు

గుంటూరు జిల్లా నీటి యాజమాన్యం సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ వడ్డే శంకర్ గురువారం పెదనందిపాడు ఎంపీడీవో కార్యాలయంలో ఉపాధి హామీ పథకం సమీక్షా సమావేశంలో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ వలసల నివారణ ధ్యేయంగా ఉపాధి హామీ పథకం అమలు జరగాలన్నారు. పని కోరిన ప్రతి ఒక్కరికి 100 రోజుల పని దినాలు కల్పించాలన్నారు. ఇంకుడు గుంటలు కార్యక్రమం కూడా ఉపాధి పనులలో చేయాలన్నారు. రైతులు కూడా తమ పొలంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకము ద్వారా రైతు పంటకు సంజీవని అయిన రైతు వారి కుంటలు, ప్రతి ఒక్క రైతు పొలంలో తీసుకోవాలని అందరికీ తెలియజేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో గుంటి లక్ష్మీదేవి, ఏపీవోలు కాకుమాను సింగారావు, పగడాల సాంబ శివరావు, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

ఘంటసాల వర్ధంతి సభ

ప్రజాశక్తి తెనాలి : సంగీత సాహిత్యంతో మైమరిపించిన మధుర గాయ కులు ఘంటసాల వెంకటేశ్వరరావు పాత్ర కళారంగంలో చిరస్మర ణీయ మని ఏపీ ప్రజానాట్యమండలి తెనాలి డివిజన్ అధ్యక్షులు మాణిక్యరావు అన్నారు. స్థానిక గాంధీ నగర్ లోని ఇస్కస్ కార్యాలయంలో గురువారం ఘంటసాల వర్ధంతి సభను పట్టణానికి చెందిన అభ్యుదయ కళా సమితి ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న మాణిక్యరావు మాట్లాడుతూ సంగీతానికి సాహిత్యానికి సమన్వయం ఉండాలని భావించి పాటలను పద్యాలను సమకూర్చిన ఘనులు ఘంటసాల అని కొనియాడారు. తొలుత ఘంటసాల చిత్రపటానికి వారు నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా నాయకులు నీలాంబరం, విజయలక్ష్మి, బొల్లి ముంత కష్ణ పలువురు కళాకారులు పాల్గొన్నారు.

దేవస్థానంలో వేలం నిలుపుదల

ప్రజాశక్తి - పెదకాకాని

మండల కేంద్రమైన పెదకాకాని శివాలయంలో ఈనెల 2025 - 2026 సంవత్సరానికి జరగవలసిన ఇ-టెండరు, సీల్డ్ టెండరు కమ్ బహిరంగ వేలం పాటలు గ్రాడ్యుయేట్ ఎమ్ఎల్‌సి ఎన్నికల సందర్భంగా నిలుపుదల చేస్తున్నామని మల్లేశ్వర స్వామి వారి దేవస్థానం ఉప కమిషనర్ గోగినేని లీలా కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సదరు లైసెన్సు హక్కులకు ఈ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు, సీల్డ్ టెండరు కమ్ బహిరంగ వేలము తదుపరి తేదీని ప్రకటన ద్వారా తెలియజేస్తామని పేర్కొన్నారు.

అంగన్వాడీలకు పోషణ్ భీ - పఢాయి భీ శిక్షణ

శిక్షణ తరగతుల్లో మాట్లాడుతున్న సిడిపివో

ప్రజాశక్తి-తెనాలిరూరల్

పౌష్టికాహారంపై పూర్తి అవగాహనతో పాటు, ప్రారంభ బాల్య సంరక్షణ విద్య నాణ్యతను మెరుగుపరచడమే లక్ష్యంగా మూడు రోజుల పాటు పోషణ్ భీ పఢాయీ భీ శిక్షణ తరగతులు నిర్వహిసు_్తన్నట్లు ఐసిడిఎస్ ప్రాజెక్టు తెనాలి సిడిపిఒ డాక్టర్ ఎం.సునీత తెలిపారు. కొత్తపేట రావి సాంబయ్య మున్సిపల్ బాలుర ఉన్నత పాఠశాలలో గురువారం నిర్వహించిన శిక్షణా తరగతుల్లో ఆమె మాట్లాడుతూ తెనాలి, కొల్లిపర మండలాలకు సంబంధిం చిన 200 మంది అంగన్వాడి కార్యకర్తలు ఈ శిక్షణా తరగతుల్లో పాల్గున్నట్లు ఆమె చెప్పారు. మారీస్‌పేట నల్లమోతు చెంచు రామానాయుడు మున్సిపల్ ఉన్నత పాఠశాల, కొత్తపేట రావిసాంబయ్య మున్సిపల్ బాలురోన్నత పాఠశాల, కొలకలూరు జిల్లా పరిషత్ హైస్కూల్, మున్నంగి పాఠశాల లు వేదికగా శిక్షణ తరగతులు నిర్వహించనున్నామన్నారు. ఐ.ఎఫ్.బి ప్యానెల్స్ ఉపయోగించి సెషన్లు వారీగా బాల్య సంరక్షణ, అభివృద్ధి, విద్యపై సమగ్ర శిక్షణనిస్తామన్నారు. ఈసిసిఈ పాఠ్యాంశాలు, బోధనా విధానాలపై అంగన్వాడి కార్యకర్తల సామర్థ్యాలను అభివృద్ధి చేయడంతో పాటు సూక్ష్మపోషక లోపాలు, సహపోషకాహారంపై అవగాహన కల్పిస్తా మన్నారు. శిక్షణ కార్యక్రమంలో ఐసిడిఎస్ సెక్టార్ సూపర్ వైజర్లు కె.సౌజన్య శ్రీ, వై నాగమణి, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - పెదనందిపాడు

మండలంలోని ఉప్పలపాడు జిల్లా పరిషత్ హైస్కూల్‌లో గురువారం పోషణాభీ పడాయిభీ మూడు రోజుల ట్రైనింగ్ ప్రోగ్రాంలో భాగంగా మండలం లోని అంగన్వాడీ కార్యకర్తలకు మొదటి రోజు సమావేశం జరిగింది. 0-6 సంవ త్సరములలోపు పిల్లలలో జరిగే అభి వృద్ధి గురించి వివరించారు. ట్రైనిం గ్ టీచర్లుగా అంగన్వాడీ సూపర్వైజర్లు వై.రాజ్యలక్ష్మి, వి అరుణ వ్యవహరించారు. ఈ ట్రైనింగ్ ప్రోగ్రామును ఎంఈఓ 1 ముద్దన శ్రీనివాసరావు, ఎంఈఓ 2 పి జాకబ్ సందర్శించి కార్యకర్తలకు శిక్షణ ఉప యోగాలు, నైపుణ్యాల గురించి వివరించారు. కార్య క్రమం లో అంగన్వాడి టీచర్స్, కార్యకర్తలు పాల్గొన్నారు.



నూతనంగా ఎన్నికైన పట్టణ, మండల పార్టీ నాయకులు

వైసిపి నూతన కమిటీలు ఎన్నిక

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి అసెంబ్లీ నియోజకవర్గం వైఎస్ఆర్సిపి పట్టణ, రూరల్ కమిటీలు ఏర్పాటు చేసినట్లుగా వైఎస్ఆర్సిపి నియోజక వర్గ సమన్వయకర్త డి.వేమారెడ్డి గురువారం తెలిపారు. వైఎస్ఆర్‌సిపి రాష్ట్ర అధ్యక్షులు జగన్‌మోహన్ రెడ్డి ఆదేశాల మేర కు ఈ నియామకాలు జరిగినట్లుగా తెలిపారు. మంగళగిరి పట్టణ అధ్యక్షుడిగా ఆకురాతి రాజేష్, మంగళగిరి రూరల్ అధ్యక్షుడిగా నాలి వెంకటకష్ణ, తాడేపల్లి పట్టణ అధ్యక్షుడిగా బుర్రముక్కు వేణు గోపాలస్వామి రెడ్డి, తాడేపల్లి రూరల్ అధ్యక్షుడిగా అమరా నాగయ్య, దుగ్గిరాల మండల అధ్యక్షుడిగా తాడిపోయిన శివగోపయ్యను నియమించినట్లు తెలిపారు. ఈ మేరకు నూతనంగా ఎన్నికైన అధ్యక్షులను అభినందించారు.

స్టేడియం అభివృద్ధిని మరచిన గత పాలకులు

మాజీ ఎంపీ గోకరాజు గంగరాజు

సమావేశంలో మాట్లాడుతున్న గోకరాజు గంగరాజు

ప్రజాశక్తి - మంగళగిరి

అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంను గత పాలకులు అభివృద్ధి చేయలేదని మాజీ ఎంపీ గోకరాజు గంగరాజు అన్నారు. గురువారం మంగళగిరిలోని క్రికెట్ స్టేడియంలో జరిగిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ తెలిపారు. ఆనాడు ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు స్టేడియం నిర్మాణ పనులను ప్రారంభించామని తెలిపారు. ప్రభుత్వం మారడంతో గత పరిపాలకులు స్టేడియం అభివృద్ధి చేయకుండా నిర్లక్ష్యం చేశారని ఆరోపించారు. అమరావతి క్రికెట్ స్టేడియంలో ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన క్రీడాకారులతో 2025 సౌత్‌జోన్ క్రికెట్ మ్యాచ్ జరగటం సంతోషంగా ఉందని చెప్పారు. అమరావతిలో క్రికెట్ స్టేడియం ఉండాలనే ఉద్దేశంతో ఈ స్థాయిలో నిర్మాణం చేశారని తెలిపారు. రాష్ట్రంలో క్రీడలు నిర్వహించేందుకు రెండు గ్రౌండ్లు మాత్రమే ఉన్నాయని చెప్పారు. నూతన కమిటీ ఆధ్వర్యంలో రానున్న రోజుల్లో అన్ని క్రీడలు నిర్వహించేందుకు భారతదేశంలోనే అతిపెద్ద క్రీడా స్టేడియం నిర్వహించేందుకు, సన్నాహాలు జరుగుతున్నాయని తెలిపారు.

మాట్లాడుతున్న చాంద్‌బాషా

ఆప్కాస్ రద్దు చేసే ఆలోచన విరమించుకోవాలి

ప్రజాశక్తి-గుంటూరు

ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల కార్పొరేషన్(ఆప్కాస్)ను రద్దు చేసే ఆలోచన విరమించుకోవాలని జిల్లా ఐక్యవేదిక చైర్మన్ చాంద్ బాషా డిమాండ్ చేశారు. నగరంపాలెంలోని ఎపిజిఇఎ కార్యాలయంలో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలోని వివిధ శాఖల్లో 1.80 లక్షల మంది ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు అప్కాస్ ద్వారా స్వచ్ఛమైన సేవలు అందుతున్నాయన్నారు. పొరుగు సేవల ఉద్యోగులకు జీతభత్యాలు ఒకటో తేదీనే జమ చేసే విధంగా ప్రభుత్వం కృషి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. రాబోయే రోజుల్లో ఆప్కాస్ కంటే మెరుగైన విధానాన్ని అమలుపరచాలని కోరారు. ఉన్నదాన్ని తీసివేయటం సబబు కాదని అన్నారు. ఈ ఆప్కాస్ వల్ల మధ్యవర్తులు లేకుండా నేరుగా ప్రభుత్వం ద్వారానే ఉద్యోగులకు మేలు కలుగుతుందని చెప్పారు. దళారుల సమస్య లేదన్నారు. పొరుగు సేవల ఉద్యోగుల పొట్ట కొట్టే ఆలోచనను కూటమి ప్రభుత్వ మానుకోవాలని, లేకుంటే ప్రతిఘటనను ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కార్యదర్శి లక్ష్మీనారాయణ, నగర శాఖ ఉపాధ్యక్షులు నాగూర్‌వలి, నగర శాఖ ఆర్గనైజింగ్ కార్యదర్శి వి. పెదరత్తయ్య, నగరశాఖ కోశాధికారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

72వ రోజుకు కార్మికుల దీక్షలు

ప్రజాశక్తి-తాడేపల్లి

కోర్టుతీర్పుల ప్రకారం న్యాయంగా తమకు రావలసిన బకాయిల కోసం ఎసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు చేస్తున్న దీక్షలు గురువారం నాటికి 72వ రోజుకు చేరుకున్నాయి. దీక్షలో ఎం గురవయ్య, బి దానయ్య, కే.అక్కయ్య, ఆర్ ఇస్రాయిల్, వై. యెహోషువ కూర్చున్నారు. దీక్షలను సిఐటియు తాడేపల్లి పట్టణ కార్యదర్శి వేముల దుర్గారావు, యూనియన్ నాయకులు కూరపాటి స్టీవెన్ ప్రారంభించారు. స్థానిక ఎమ్మెల్యే, మంత్రి నారా లోకేష్ సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికుల సమస్యను పరిష్కరించి ప్రజల మన్ననలు పొందాలని ఆకాంక్షించారు. కార్మిక కుటుంబాల నుండి బి అంకయ్య, డి.మాణిక్యరావు, జి కొండ, ఎస్.కె ఆరిఫ్, వి లక్ష్మి, శివ కుమారి, వి.రిబ్కా, వై రమా దేవి, డి.రమణ, ఈ సారమ్మ, టి దుర్గా భవాని, డి మల్లేశ్వరి పాల్గొన్నారు.

అవార్డుకు కెఎల్‌యు పరిశోధనా విద్యార్థిని ఎంపిక

లక్ష్మి సౌమ్య

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

కెఎల్ డీమ్డ్ యూనివర్శిటీ బయోటెక్నాలజీలో పీహెచ్‌డీ విద్యార్థినిగా పరిశోధనలు చేస్తున్న లక్ష్మి సౌమ్య ఈమని న్యూరో కెమిస్ట్రు ఫ్రాన్స్ ట్రావెల్ అవార్డుకు ఎంపికైనట్లు వర్శిటీ ప్రోచాన్సులర్ డాక్టర్ కెఎస్. జగన్నాథరావు గురువారం తెలిపారు. మెదడులోని నరాలకు కలిగే పలు రకాల వ్యాధులపై పరిశోధన చేస్తున్నట్లు తెలిపారు. ఈ ఏడాది ఆగస్టు 14న అమెరికా బయలుదేరి పలురకాల పరిశోధనలను నిర్వహించి తిరిగి భారత్‌కు ఆగస్టు 25న చేరుకుంటారని చెప్పారు. వర్శిటీ ఇంచార్జి వైస్ చాన్సులర్ డాక్టర్ కె.రాజశేఖరరావు, ప్రోవైస్ చాన్సులర్లు డాక్టర్ ఎవిఎస్. ప్రసాద్, డాక్టర్ ఎన్.వెంకట్‌రామ్, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, విద్యార్థి సంక్షేమ విభాగాధిపతి డాక్టర్ కెఆర్ఎస్.ప్రసాద్, బయో టెక్నాలజీ విభాగాధిపతి డాక్టర్‌వి.ప్రవీణ్ లక్ష్మిసౌమ్యను అభినందించారు.

ఉత్తమ లక్షణాలతోనే విజయం సొంతం

ప్రజాశక్తి-గుంటూరు

మురళీకృష్ణను సత్కరిస్తున్న లావు రత్తయ్య తదితరులు

ఉత్తమ లక్షణాలతోనే విజయం సాధ్యమవుతుందని, విద్యార్థులు జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలంటే ఎటువంటి చెడు అలవాట్లకూ బానిస అవ్వకూడదని కాకినాడలోని జేఎన్‌టీయూ వీసీ ప్రొఫెసర్ కే.వి.ఎస్.జీ మురళీకృష్ణ అన్నారు. వడ్లమూడిలోని విజ్ఞాన్స్ లారా ఇంజనీరింగ్ కళాశాలలో 'జాయ్ ఆఫ్ ఇంజనీరింగ్' అనే అంశంపై గురువారం మొదటి సంవత్సరం విద్యార్థులకు అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందరంగా మురళీకృష్ణ మాట్లాడుతూ ప్రతి మనిషి జీవిత కాలం విద్యార్థిగా ఉండాలని, ఎప్పుడూ పుస్తకాలు చదవటం అలవాటు చేసుకోవాలన్నారు. విద్యార్థులందరూ తల్లితండ్రులకు గౌరవం ఇవ్వాలన్నారు. విజ్ఞాన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లావు రత్తయ్య మాట్లాడుతూ ప్రథమ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు మొదటినుంచే లక్ష్యాన్ని ఏర్పరచుకోవాలని, ప్రతిరోజూ ఆ లక్ష్యాన్ని సాధించే దిశగా అడుగులు వేయాలన్నారు.

ఇప్పటినుంచే ఉద్యోగాలు సాధించిన విద్యార్థులు సంస్థల అవసరాలకనుగుణంగా ఎన్‌పీటీఈఎల్, కోర్స్ ఎరాలలో కోర్స్‌లు చేయాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ కే.ఫణీంద్రకుమార్ ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మా ఇంట్లో ఓట్లు అమ్మబడవు

హైకోర్టు న్యాయవాది వినూత్న ప్రయోగం..

ప్రజాశక్తి -తాడేపల్లి

నువ్వా నేనా అన్నట్లు జరగబోతున్న ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్‌కు ఇంకా పది రోజులు మాత్రమే సమయం ఉంది. ముఖ్యంగా కృష్ణా, గుంటూరు జిల్లాలో ఎన్నికల్లో కార్పొరేట్ దిగ్గజం రాజేంద్రప్రసాద్, ప్రజానేత, సామాన్యుడు కే ఎస్ లక్ష్మణరావు పోటీపడుతున్నారు. ఈ నేపథ్యంలో తాడేపల్లి పట్టణంలోని రన్నింగ్ రూమ్ సెంటర్లో నివాసం ఉంటున్న హైకోర్టు న్యాయవాది రామారావు తన ఇంటి ముందు ఏర్పాటుచేసిన ఫ్లెక్సీ పలువురిని ఆలోచింపజేస్తోంది. 'మా ఇంట్లో ఓట్లు అమ్మబడవని, ఓటు అమ్ముకుంటే ప్రశ్నించే హక్కు కోల్పోతామ'ని ప్రజల్ని చైతన్యవంతం చేసే ఆలోచన పట్ల పలువురు తమ హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రశ్నను బతికించుకుందాం రమ్మని ఈ న్యాయవాది కోరుతున్నారు. ఫ్లెక్సీ చర్చనీయాంశం అయ్యింది.

తులసి సీడ్స్‌లో

కె.ఎల్.యూ విద్యార్థుల పారిశ్రామిక సందర్శన

ప్రజాశక్తి-గుంటూరు

కె.ఎల్. విశ్వ విద్యాలయం, కె.ఎల్. వ్యవసాయ కళాశాల నుంచి అగ్రికల్చరల్ బి.ఎస్సీ 3వ సంవత్సరం చదువుతున్న 170 మంది విద్యార్థులు విజ్ఞాన సందర్శనలో భాగంగా గురువారం తులసి సీడ్స్ ఫ్యాక్టరీని సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సీడ్ ప్రాసెసింగ్ ప్లాంట్, డీలింటింగ్ ప్లాంట్, ప్యాకింగ్ సెక్షన్, బయోటెక్నాలజీ ల్యాబ్, గ్రీన్‌హౌస్ తదితర విభాగాలను సందర్శించారు. తులసి సీడ్స్ ప్రొడక్షన్ మేనేజర్, ఆర్ అండ్ డి సైంటిస్టులు విద్యార్థులకు సహకరించి హైబ్రిడ్ విత్తనోత్పత్తి, సీడ్ ప్రాసెసింగ్, ప్యాకింగ్ తదితర విషయాలను గురించి క్షుణ్ణంగా వివరించారు. కె.ఎల్.వ్యవసాయ కళాశాల తరపున జన్యుశాస్త్రం, మొక్కల పెంపకం విభాగం నుండి అసిస్టెంట్ ప్రొఫెసర్లు సుష్మా రాజ్ చెల్లెం, జి.సాయివంశీరెడ్డి, కావూరి కల్పన, అసోసియేట్ ప్రొఫెసర్ (పాథాలజీ) డాక్టర్ పి.సెంథిల్ మురుగన్ తదితరులు పాల్గొన్నారు. తులసి సీడ్స్ ఫ్యాక్టరీ సందర్శన వల్ల తమ విద్యార్థులు హైబ్రిడ్ విత్తనోత్పత్తికి సంబంధించి ఎన్నో విశేషాలను తెలుసుకున్నారని, వారి చదువుకు ఈ విజ్ఞానం మరింత సహకరిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా ఫ్యాక్టరీ విజ్ఞాన సందర్శనకు అనుమతించిన తులసి సీడ్స్ చైర్మన్ తులసి రామచంద్ర ప్రభు, మేనేజింగ్ డైరెక్టర్ తులసి యోగిష్‌చంద్ర కృతజ్ఞతలు తెలిపారు.

తులసి సీడ్స్‌ను సందర్శించిన విద్యార్థులు

ఏపీ యువత ప్రతిభావంతులు : సీఎం

• జేఈఈ మెయిన్స్ 2025 ఆలిండియా టాపర్‌కు అభినందనలు

ప్రజాశక్తి-గుంటూరు

జేఈఈ మెయిన్స్ 2025 ఆలిండియా టాపర్ సాయి మనోజ్ఞ మన రాష్ట్రానికే గర్వకారణం అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అన్నారు. గురువారం అమరావతి క్యాంప్ కార్యాలయంలో జేఈఈ మెయిన్స్ సెషన్-1 ఆలిండియా టాపర్ గుత్తికొండ సాయి మనోజ్ఞను ముఖ్యమంత్రి ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ యువత ప్రతిభావంతమైన వారని, వారి సామర్థ్యాలను వెలికి తీసేందుకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించడానికి ప్రభుత్వం నిబద్ధతతో కృషి చేస్తోందని చెప్పారు. సాయి మనోజ్ఞ వంద పర్సంటైల్ సాధించిన ఏకైక తెలుగు విద్యార్థినిగా రాష్ట్రానికే గర్వకారణంగా నిలిచిందని, భవిష్యత్‌లో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర విద్య, ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ సాయిమనోజ్ఞను అభినందిస్తూ జీవితంలో ఉన్నత శిఖరాలు చేరుకోవడానికి కఠోర శ్రమ ఒక్కటే మార్గం అన్నారు. ప్రతి బిడ్డ విజయంలో తల్లి పాత్ర ఎంతో కీలకమని చెబుతూ.. సాయి మనోజ్ఞ తల్లి పద్మజను లోకేష్ సత్కరించారు. మెకానికల్ ఇంజినీరింగ్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న సాయి మనోజ్ఞ తండ్రి కిషోర్‌చౌదరితో కరిక్యులం ప్రక్షాళనపై చర్చించారు. కార్యక్రమంలో భాష్యం విద్యాసంస్థల చైర్మన్ భాష్యం రామకృష్ణ, వైస్ చైర్మన్ భాష్యం హనుమంతరావు పాల్గొన్నారు.

సాయి మనోజ్ఞను అభినందిస్తున్న సీఎం చంద్రబాబునాయుడు

కోటప్పకొండ తిరునాళ్లకు పటిష్ట బందోబస్తు

గుంటూరు రేంజ్ ఐజీ సర్వశ్రేష్ట త్రిపాఠి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఐజీ, ఎస్పీ, ఇతర పోలీసు అధికారులు

కోటప్పకొండ తిరునాళ్లలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు కట్టుదిట్టమైన బందోబస్తును ఏర్పాటు చేయాలని గుంటూరు రేంజ్ ఐజి సర్వశ్రేష్ట త్రిపాఠి పోలీసు అధికారులను ఆదేశించారు. మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఈ నెల 26న కోటప్పకొండ తిరునాళ్ల నేపథ్యంలో గుంటూరు రేంజ్ ఐజి సర్వశ్రేష్ట త్రిపాఠి, పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు గురువారం కోటప్పకొండ ను సందర్శించి పరిశీలించారు. తిరునాళ్ల సందర్భంగా కోటప్పకొండ పరిసర ప్రాంతాలలో ఏర్పాటు చేసిన పార్కింగ్, స్నానాల ఘాట్, ప్రభలు నిలిపే ప్రదేశాలు, బస్సులు నిలుపు ప్రదేశాలను ఐజి, ఎస్.పి, నరసరావుపేట డి.ఎస్.పి కె. నాగేశ్వరరావు లు పరిశీలించారు. ఈ సందర్భంగా సర్వ శ్రేష్ట త్రిపాఠీ పోలీసు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి తిరునాళ్లకు సంబంధించి వివిధ ఏర్పాట్ల కోసం ముందస్తు ప్రణాళిక రూపొందించుకోవాలని ఆదేశించారు. గత ఏడాది తిరునాళ్ల సమయంలో ఎక్కడ ట్రాఫిక్ సమస్య తలెత్తిందీ.. దానికి కారణం తెలుసుకుని ఈ ఏడాది మరలా ఆ విధమైన సమస్య ఉత్పన్నమవకుండా చూడాలని సూచించారు. రోడ్లు, భవనాల శాఖ సమన్వయంతో అవసరమైన చోట రోడ్లు వెడల్పు చేయించడం, రోడ్డు మార్గాలలో అవాంతరాలు తొలగించడం, చిన్న చిన్న బ్రిడ్జిలు, కల్వర్టులను బాగు చేయించడం తదితర పనులు చేయించాలన్నారు. ఆలయ అధికారులతో మాట్లాడి కొండ పై ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ఆలయం చుట్టూ ఫెన్సింగ్ వేయించాలని చెప్పారు. ప్రభలు ఉంచే ప్రదేశాలు పరిశీలించి, ప్రభలు వచ్చినప్పుడు ఎటువంటి అవాంతరాలూ ఎదురవకుండా, ఎక్కడ ఎటువంటి ట్రాఫిక్ సమస్యలూ ఉత్పన్నమవకుండా ఉండేందుకు తగినంత మంది పోలీస్ సిబ్బందిని కేటాయించాలన్నారు. కార్యక్రమంలో అదనపు ఎస్.పి (అడ్మిన్) జె.వి. సంతోష్, అదనపు ఎస్.పి (ఏఆర్) వి.సత్తిబాబు, నరసరావుపేట డిఎస్.పి కె.నాగేశ్వరరావు, ఏ.ఆర్ డిఎస్.పి మహాత్మా గాంధీ రెడ్డి, ఎస్బి సీఐ 1 బండారు సురేష్ బాబు, ఎస్బి సిఐ 2 పి. శరత్ బాబు, నరసరావుపేట రూరల్ సీఐ పి. రామకష్ణ, నరసరావుపేట 2 వ పట్టణ సీఐ హైమారావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

పిఎన్ఎం ఆధ్వర్యంలో ఆట.. పాట..

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

నూతక్కి గ్రామంలోని శ్రీ శక్తేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో ఆట, పాట, మాట వేదికగా సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా బాలోత్సవ్ భవన్ కన్వీనర్ పి.మురళీకృష్ణ మాట్లాడుతూ 40 సంవత్సరాల కిందట అన్నపరెడ్డి శివరామి రెడ్డి కళలన్నా కళారూపాలన్నా ఆసక్తితో గ్రామంలో యువత ను ప్రోత్సహించి వివిధ సందర్భాల్లో కళారూపాలను ప్రదర్శించేవాళ్లనీ, ఆనాటి నుండి ఆలయ ఉత్సవాలు సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. సోషల్ మీడియా ప్రభావంతో ఈరోజు గ్రామీణ కళా రూపా లు కనుమరుగయ్యే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులను ప్రోత్స హించి ఈ కార్యక్రమాల్లో పాల్గొనేలా చేసిన గ్రామ పెద్దలను అభినందించారు. గ్రామంలో ఈ కళారూపాలతో పాటు అనేక బహుముఖ కార్యక్రమాలనూ ప్రోత్సహించా లనీ, వాటి ని నిర్వహించే దానికి బాలోత్సవ కమిటీ ఎప్పుడు అండగా ఉంటుందని అన్నారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు, కళాకారులకు మెమొంటోలు అందజేశారు. కార్యక్రమంలో ప్రజానాట్యమండలి రాష్ట్ర నాయ కులు అనిల్ జగన్ రాఘవయ్య అప్పన్న రాజ్యలక్ష్మి, వెంకటేశ్వరమ్మ రైతు సంఘం నాయకురాలు వి.భారతి, సుబ్బారెడ్డి, సీతారా మయ్య, డివైఎఫ్ఐ నాయకులు సుగుణ కుమార్, శ్రీనివాస్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.